ప్రజాశక్తి

శనివారం 6 జులై 2024 8 పేజీలు

గుంటూరు పల్నాడు

రహదారులకు మోక్షం ఎప్పుడు?

ఐదేళ్లుగా మరమ్మతులకు నోచని వైనం - కాంట్రాక్టర్లకు రూ.150 కోట్ల బిల్లుల పెండింగ్

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

రాజుపాలెం, కొండమోడు రహదారి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఆర్అండ్బి, పంచాయతీరాజ్ రహదారులు అధ్వానంగా మారాయి. వీటిని కనీస మరమ్మతులు చేయకపోవడంతో చాలా కాలంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా గ్రామీణ రహదారులు బాగా దెబ్బతిన్నాయి. పంచాయతీరాజ్, ఆర్అండ్బికి వచ్చిన నిధులతో ప్రధాన రహదారులకు మాత్రమే కేటాయిస్తుండగా గ్రామీణ రహదారులకు నిధులు కొరత వెంటాడుతోంది. సింగిల్ లైను రహదారులను డబల్ లైను రోడ్లుగా మార్చాలనే ప్రతిపాదన ఆరేళ్లుగా కాగితాలకే పరిమితమైంది. గత ప్రభుత్వ హయాంలో మరమ్మతులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు రాకపోవడంతో కొత్త పనులు చేసేందుకు వారు ముందుకు రావడం లేదు. రెండు జిల్లాల పరిధిలో దాదాపు రూ.150 కోట్ల వరకు బిల్లులు ప్రభుత్వం నుంచి రావాల్సి ఉందని అధికార వర్గాలు తెలిపాయి.

గత ఐదేళ్లలో తగినన్ని నిధులు మంజూరు చేయకపోవడంతో రోడ్లకు మరమ్మతులు చేపట్టడం అటుంచి కనీసం గుంతలనూ పూడ్చలేదు. రెండుజిల్లాల పరిధిలో దాదాపు 400 కిలో మీటర్ల వరకు రహదారులు అధ్వానంగా ఉన్నాయి. వీటి మరమ్మతులకు కనీసం రూ.120 కోట్ల వరకు అవసరం అవుతాయని అధికారులు గతంలోనే ప్రతిపాదనలు పంపినా ప్రభుత్వం నుంచి స్పందన లేదు. ప్రస్తుతం వర్షాకాలం మొదలవ్వడంతో చాలా ప్రాంతాల్లో రోడ్లు పొలాలను తలపిస్తున్నాయి. భారీ వర్షాలు కురిసిన సమయంలో ఎక్కడ గుంత ఉందో.. ఎక్కడ గొయ్యి ఉందో తెలియడం లేదు.

2016లో పొన్నూరు-గుంటూరు రోడ్డు బుడంపాడు వరకు విస్తరణ, అభివృద్ధి పనులు చేపట్టగా ఇప్పటికీ అసంపూర్తిగా ఉన్నాయి. గుంటూరు - పెదపలకలూరు మార్గంలో కూడా ఇదే పరిస్థితి. ఈ పనులు గతమూడేళ్ళుగా ఆర్అండ్బి, కార్పొరేషన్ అధికారులు కాలయాపన చేశారు. తీరా ఆర్అండ్బి వద్ద నిధులు లేకపోవడంతో పనులు పూర్తి కావడం లేదు. ఈ రోడ్డు గుంతలమయంగా మారడం వల్ల పేరేచర్ల వెళ్లే వాహనదారులు, వచ్చే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పొన్నూరు-చందోలు మధ్య దెబ్బతిన్న రహదారికి తాత్కాలిక మరమ్మతులు చేసినా వాహనదారులకు ఉపశమనం కలగడం లేదు. భారీ గోతులతో వర్షంపడితే వాహనదారుల కష్టాలు అన్నీ ఇన్నీకావు. అమరావతి-మంగళగిరి, మంగళగిరి-తెనాలి, పేరేచర్ల-కొండమోడు, సత్తెనపల్లి-అచ్చంపేట, పొన్నూరు-కాకుమాను తదితర మార్గాల్లో రహదారులను ▶ 2లో

గుంటూరు జిల్లాలో విత్తన గోడౌన్లు తనిఖీ చేస్తున్న అధికారులు

రూ.32 లక్షలకుపైగా ఎరువులు, విత్తనాలు సీజ్

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

వ్యవసాయ శాఖ ప్రత్యేక తనిఖీ బృందాలు విజిలెన్స్ అధికారులతో కలిసి గుంటూరు, పల్నాడు జిల్లాల్లో విత్తనాలు, పురుగు మందులు, ఎరువుల ఉత్పత్తిదారులు, అమ్మకందారుల దుకాణాల్లో శుక్రవారం తనిఖీలు చేపట్టారు. గుంటూరు జిల్లాలో 6 విత్తన ఉత్పత్తి, అమ్మకం దారుల దుకాణాలు తనిఖీ చేసి, నిబంధనలు పాటించని వారి విక్రయ కేంద్రాల్లో రూ.23.31 లక్షల విలువైన 10.33 క్వింటాళ్ల మిర్చి, పత్తి విత్తనాల విక్రయాలు నిలిపేశారు. నాణ్యతా ప్రమాణాల కోసం 8 మిర్చి విత్తన శాంపిళ్లను సేకరించి, పరీక్షల నిమిత్తం లేబోరేటరీకి పంపించారు. విత్తన, ఉత్పత్తిదారుల, అమ్మకందారులు మిర్చి విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, విత్తనాల నిల్వలను స్టాక్ బోర్డులో ప్రకటించాలని, రైతులకు బిల్లులివ్వాలని అధికారులు స్పష్టం చేశారు. తనిఖీల్లో ఎడిఎ ఓఎస్ఎస్ సునీల్కుమార్, కోనసీమ ఎడిఎ కె.నాగేశ్వరరావు, ఎడిఎ బాలాజీనాయక్, సిఐ విజిలెన్స్ ఎం.మాణిక్యరావు, జెడిఎ ఆఫీసు నుండి ఎఐ టెక్నికల్ గౌతమ్, ప్రసన్న పాల్గొన్నారు.

పల్నాడు జిల్లాలో తనిఖీలు చేస్తున్న అధికారులు

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలో పలు విత్తన దుకాణాల్లో అధికారులు తనిఖీలు ▶ 2లో

పింఛను లబ్ధిదార్లకు అండగా నిలిచినందుకు సిపిఎం నాయకునిపై టిడిపి దాడి

వార్త మెయిన్లో

గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కామినేని రామారావు

కామినేని రామారావుకు పలువురు పరామర్శ, దాడికి ఖండన

2లో

పరీక్షలకు నీటి నమూనాలు

డయేరియా ప్రబలిన ప్రాంతాల్లో అధికారుల పరిశీలన

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలోని లెనిలన్ నగర్, మారుతినగర్ పరిసర ప్రాంతాల్లో డయేరియా ప్రబలుతున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాలను పల్నాడు జిల్లా వైద్యాధికారి రవి, మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ రవీంద్రబాబు శుక్రవారం పరిశీలించారు. బాధితులకు స్థాకంగా అందున్న వైద్యసేవలపై ఆరాతీశారు. ఈ ప్రాంతాలకు తాగునీరు సరఫరా అయ్యే వాటర్ ట్యాంకులను, వాటర్ ప్లాంట్లను పరిశీలించడంతోపాటు నమూనాలను సేకరించి పరీక్షలకు పంపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య సిబ్బందిని అప్రమత్తం చేశామని, ఆరోగ్య సమస్యలున్న వారు వైద్యం పొందాలని చెప్పారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. వైద్య సిబ్బంది సైతం నిత్యం అప్రమత్తంగా ఉంటూ ప్రజలు అనారోగ్యానికి గురైతే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 'స్టాప్ డయేరియా' కార్యక్రమం జరుగుతోందని, దీనిలోని భాగంగా ఆసుపత్రుల పరిధిలో వైద్య సిబ్బంది డయేరియాపై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు అనారోగ్య సూచనలు కనిపించిన వారిని వెంటనే ఆసపత్రికి తీసుకెళ్లే కార్యక్రమాలు ▶ 2లో

తాగునీరు సరఫరా అయ్యే ప్రదేశంలో తనిఖీ చేస్తున్న అధికారులు

రోడ్డు ప్రమాదంలో ఆర్టిసి డ్రైవర్ దుర్మరణం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ఘటనా స్థలిలో డ్రైవర్ మృతదేహం.. మృతుడు షేక్ మస్తాన్ (ఫైల్)

రోడ్డు ప్రమాదంలో ఆర్టిసి డ్రైవర్ మృతి చెందిన ఘటన పట్టణంలోని ఆర్టిసి బస్టాండ్ ఎదుట శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. బాపట్ల జిల్లా చీరాల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు చీరాల నుంచి నరసరావుపేట వెళ్లే క్రమంలో చిలకలూరిపేటలోని ఆర్టీసీ బస్టాండ్ లోపలకి వెళ్లేందుకు మలుపు తిరిగింది. అదే సమయంలో గుంటూరు నుంచి తమిళనాడు వైపు వెళుతున్న వాహనం వెనక నుండి ఆర్టీసీ బస్సును ఢీకొట్టింది. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాకున్నా సుమారు గంటపాటు గుంటూరు-ఒంగోలు మార్గంలో ట్రాఫిక్ నిలిచింది. ఇదే సమయంలో నరసరావుపేట డిపోకు చెందిన బస్సు నరసరావుపేట నుంచి చీరాల వెళ్తుండగా అదే సందర్భంలో మరో బస్సు బస్టాండ్లోకి పోకుండా చీరాల వెళ్లేందుకు అక్కడికక్కడే రివర్స్ చేస్తుండగా నరసరావుపేట డిపోకు చెందిన బస్సు నరసరావుపేట నుంచి చీరాల వెళ్తు చెన్నయ్ వెళ్లే మార్గం వైపు వేగంగా కదిలే సమయంలో ఒంగోలు వైపు నుండి గుంటూరు వైపు వెళుతున్న కంటైనర్ను ఢీ కొట్టింది. దీంతో బస్సు అద్దాలు పగిలి నరసరావుపేట డిపోకు చెందిన డ్రైవర్ షేక్ మస్తాన్ (54) కింద పడిపోవడంతోపాటు కంటైనర్ కింద ఇరుక్కుపోయి అక్కడికక్కడే మృతి చెందారు. కండక్టర్, మరో ముగ్గురు ప్రయాణికులు ▶ 2లో

పరీక్షలకు నీటి నమూనాలు

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టామని అన్నారు. అవసరమైన చోట ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్, అంటువ్యాధుల నివారణ జిల్లా పర్యవేక్షకులు, సబ్ యూనిట్ అధికారి ఎస్‌కెఎమ్‌డి మూస కలీం, సిహెచ్ హర్షవర్ధన్, సూపర్వైజర్లు జయబాబు, విజయ కుమారి, హెల్త్ అసిస్టెంట్ రెహమాన్, మారుతి నగర్ పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు రవితేజ, మున్సిపల్ కమిషనర్ గిరికుమార్, వైద్యారోగ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఆర్‌టిసి డ్రైవర్ దుర్మరణం

(మొదటి పేజీ తరువాయి)

స్వల్పంగా గాయపడ్డారు. వీరిని 108 ద్వారా స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడు ఫిరంగిపురం మండలం వేమూలూరుపాడుకు చెందిన వ్యక్తి కాగా అతనికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. ప్రమాదాలకు గురైన వాహనాలను పోలీసులు ఆర్టీసీ ప్రాంగణంలోకి తీసుకెళ్లి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. పట్టణ ఎస్‌ఐ పుల్లారావు కేసు నమోదు చేశారు. ఇదిలా ఉండగా ప్రమాదం జరిగిన ప్రదేశంలో సిగ్నల్స్ లేకపోవటం, స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో అప్పుడప్పుడు ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు అంటున్నారు. చిలకలూ రిపేట బైపాస్ పూర్తయితే కొంత ట్రాఫిక్ నియంత్రణ జరిగి లారీలు పట్టణంలోకి వచ్చే అవకాశం ఉండదని చెబుతున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నాటికి పూర్తవ్వాల్సిన బైపాస్ ఇంకెప్పటికి పూర్తవుతుందని ప్రశ్నిస్తున్నారు.

రూ.32 లక్షలకుపైగా ఎరువులు, విత్తనాలు సీజ్

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టారు. వ్యవసాయ శాఖ, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు రెండు బృందాలుగా ఏర్పడి చేపట్టిన తనిఖీల్లో మొదటి బృందం సరైన పత్రాలు లేని రూ.4.77 లక్షల విలువైన విత్తన విక్రయాలను నిలిపేశారు. రెండో బృందం ట్రాన్స్‌పోర్టు ఏజెన్సీలు, డీలర్ షాపులను తనిఖీ చేసి ట్రాన్స్‌పోర్టు ఏజెన్సీలో సరైన పత్రాలు లేని రూ.1.27 లక్షల బయో ఉత్పత్తులు, పురుగు మందులను సీజ్ చేశారు. విత్తన డీలర్ల దగ్గర సరైన ప్రిన్సిపల్ సర్టిఫికెట్ లేని రూ.4.08 లక్షల మొక్కజొన్న విత్తనాలను సీజ్ చేశారు. తనిఖీల్లో కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ టీమ్ ఇన్‌ఛార్జి వెంకటేశ్వర్లు, విజిలెన్స్ ఎస్‌ఐ రవికుమార్, విజిలెన్స్ ఎస్‌ఐ రామచంద్రయ్య, నరసరావుపేట ఎడిఎ మస్తానమ్మ, నరసరావుపేట మండల వ్యవసాయ శాఖ అధికారి నరేంద్ర బాబు, లైజనింగ్ ఆఫీసర్స్ ఏవో ప్రవీణ్, వరలక్ష్మి, ఏఈఓ బ్రహ్మయ్య, రామిరెడ్డి, మస్తాన్‌వలి పాల్గొన్నారు.

రహదారులకు మోక్షం ఎప్పుడు?

(మొదటి పేజీ తరువాయి)

మెరుగుపర్చాల్సి ఉంది. మాచర్ల నుంచి తుమ్మకోట, వెల్దుర్తి మండలం మండాది నుంచి రచ్చమల్లపాడు, కారంపూడి మండలం పేటసన్నిగండ్ల తదితర ప్రాంతాల్లో గ్రామీణ రహదారులు అధ్వానంగా మారాయి. పిడుగురాళ్ల నుంచి జానపాడు, జూలకల్లు అడ్డరోడ్డు, పందింటివారిపాలెం, పిడుగురాళ్ల-పిల్లుట్ల వయా మాచవరం రోడ్డు, దాచేపల్లి నుంచి కారంపూడి రహదారి, గురజాల నుంచి పులిపాడు-దాచేపల్లి తదితర ప్రాంతాల్లో రోడ్లు దెబ్బతిన్నాయి. గత ప్రభుత్వ హయాంలో రోడ్ల మరమ్మతులు లేవని, కొత్త ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇప్పటికైనా రహదారులకు మోక్షం కలుగుతుందోమోనని ప్రజలు, వాహనదారులు ఆశగా ఎదురుచూస్తున్నారు. రహదార్ల మరమ్మతుల కోసం ప్రజలు, స్థానికసంస్థల ప్రజా ప్రతినిధులు కొత్త ఎమ్మెల్యేలపై వత్తిడి తెస్తున్నారు. ఇందుకోసం అత్యవసర నిధులను కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

కామినేని రామారావుకు పలువురు పరామర్శ

- దాడిపై తీవ్ర ఖండన
- దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

నరసరావుపేట ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కామినేని రామారావును సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్, నాయకులు ఏపూరి గోపాలరావు, డి.శివకుమారి, సిలార్ మసూద్,ఆంజనేయరాజు,పెద్దిరాజు, ప్రేమ సాగర్, ఆంజనేయులు తదితరులు పరామర్శించారు. విజయ్ కుమార్ మాట్లాడుతూ అత్యధిక మెజార్టీతో ప్రజలు అధికారం కట్టబెట్టారని మరింత బాధ్యతగా పని చేయాల్సిన ప్రభుత్వం ప్రశ్నించిన వారిపై దాడికి పాల్పడడం సిగ్గు చేటన్నారు. ఒక వైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే ఇంటింటికి తిరిగి పెన్షన్ పంపిణీ చేస్తే అందుకు విరుద్ధంగా పరగటిచర్ల గ్రామంలో టిడిపి నాయకుని ఇంటి వద్దకు పెన్షన్ తీసుకోవాలని చాటింపు వేయడం సచివాలయ సిబ్బంది సైతం టిడిపి నాయకుని నివాసంలో ఉండి పెన్షన్ ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు, ఎమ్మెల్యేలు టిడిపి నాయకులకు దిశానిర్దేశం చేసి కక్ష పూరిత రాజకీయాలకు స్వస్తి పలకాలని హితవు పలికారు. సిపిఎం నాయకులు రామారావు పై దాడి చేసిన టిడిపి వర్గీయులను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

రామారావు పై దాడి హేయమైన చర్య అని, దాడి చేసిన వారిపై తక్షణమే కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయ నాయక్ డిమాండ్ చేశారు. కార్మిక, కర్షక, పీడిత వర్గ ప్రజల కోసం పోరాటాలు చేసే ప్రజాసంఘాల నాయకులపై దాడులకు పాల్పడటం సిగ్గుచేటన్నారు ఇటువంటి ఘటనలు పునరావతం కాకుండా నిందితులను పోలీసులు కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

అధికార మదంతో రెచ్చిపోయి దాడులు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని కౌలు రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి వై.రాధాకృష్ణ హెచ్చరించారు. కామినేని రామారావుపై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఇటువంటి దాడులు చేసిన వారిపై కఠిన చట్టాలు అమలు చేయాలని అన్నారు.

రామారావు పై టిడిపి నాయకులు దాడికి పాల్పడడం దుర్మార్గమని సిపిఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య అన్నారు రొంపిచర్ల మండలం ప్రగటిచర్లలో టిడిపి నాయకులు కొంతమందికి పెన్షన్లు ఇవ్వవద్దని అడ్డుకున్నారని, అది అన్యాయమని పెన్షన్లు రాని వారిని తీసుకుని కామినేని రామారావు కలెక్టర్‌ను సంప్రదించి కలెక్టర్ ఆదేశాల మేరకు వారికి పెన్షన్లు ఇంటికి వచ్చి ఇప్పించడం జరిగిందని తెలిపారు. దీనికి కామినేని రామారావుపై కక్ష కట్టిన టిడిపి నాయకులు దాడికి పాల్పడ్డారని తెలిపారు. సిపిఎం నాయకులు ఎప్పటికైనా ప్రజల పక్షానే ఉంటారని, రాజకీయ కుట్రలతో, అవకాశవాదంతో వ్యవహరించారని చలమయ్య అన్నారు. గత ప్రభుత్వం ఈ విధమైన కక్షపూరితంగా, దౌర్జన్యంగా వ్యవహరించబట్టి నేడు వైసిపికి ఆ గతి పట్టిందని, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన టిడిపి అదే బాటలో నడవదలుచుకుంటే వారికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు.

రామారావుపై దాడి చేయడం తీవ్రమైన చర్యగా రైతు సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. రామారావు గతంలో స్వంత గ్రామం పరగడిచర్లలో సర్పంచ్‌గా పనిచేసి ప్రజలు మన్ననలు పొంది వివాహిత రహిత వ్యక్తిగా గుర్తింపు ఉందన్నారు. 15 ఏళ్ల నుండి రైతు, కౌలు రైతుల సమస్యలపై స్పందించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని, కౌలు రైతుల పక్షాన నిలబడిన రామారావుపై ఈ విధంగా దాడి చేయడం ముక్తకంఠంగా అందరు తీవ్రంగా ఖండించాలని అన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న అధికార పార్టీ స్థానిక నాయకులపై రాష్ట ముఖ్యమంత్రి స్పందించి వారిపై చర్యలు తీసుకొని, వెంటనే అరెస్టు చేయాలని కోరారు.

గత ప్రభుత్వ వల్ల వార్డెన్లు అప్పులపాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - రెంటచింతల

నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలంటూ ఉపన్యాసాలతో ఊదరగొట్టిన మాజీ సీఎం జగన్ నిర్వాహకం వల్లనే సంక్షేమ హాస్టళ్లు సంక్షోభ హాస్టల్‌గా మారాయని, మెస్ బిల్లులు విడుదల చేయకపోవడం వల్ల వార్డెన్లు అప్పులపాలయ్యారని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శుక్రవారం గుంటూరు నుంచి మాచర్లకు వెళ్తున్న ఆయన రెంటచింతలలోని ఆగి విలేకర్లతో మాట్లాడారు. హాస్టల్ మెస్ బిల్లులు ఐదు నెలలుగా అందలేదని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంక్షేమ హాస్టళ్లు 1156 ఉండగా 84,829 మంది విద్యార్థులు వాటిల్లో చదువుతున్నారని, సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లు 1074 ఉండగా 81816 మంది, గిరిజన సంక్షేమ హాస్టల్లో 629 ఉండగా 1,23,489 మంది విద్యార్థులు ఉన్నారని చెప్పారు. వార్డెన్ల సమస్యలపై సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట టిడిపి మండల అధ్యక్షులు అబ్బిరెడి, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు జి.సుమంత్‌రెడ్డి, రామకృష్ణ ఉన్నారు.

భవన నిర్మాణ కార్మికుల వినతి

ప్రజాశక్తి - విజయపురిసౌత్

కార్మికుల సంక్షేమ బోర్డును వెంటనే పునరుద్ధరించాలని భవన నిర్మాణం, ఇతర కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు షేక్ బాషా మేస్త్రి, విష్ణుమొలకల అప్పారావు కోరాఉ. ఈ మేరకు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్షలాదిమంది కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన బోర్డును గత పాలకులు నిధులను పక్కదారి పట్టించి సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేశారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 22 లక్షల మంది కార్మికులకు సంక్షేమం కరువై రోడ్డున పడ్డారన్నారు. గత ప్రభుత్వం ఇసుకను అందుబాటులో లేకుండా చేసి కార్మికుల పొట్ట కొట్టిందన్నారు. క్లెయిమ్స్ పెండింగ్ వల్ల కార్మికులు నాలుగేళ్లుగా నరకయాతన అనుభవించారన్నారు. నూతన ప్రభుత్వంలోనైనా ఈ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ కార్మికుల సంక్షేమానికి సీఎం చంద్రబాబు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇసుకను ఫ్రీ చేసేందుకు ప్రభుత్వం అన్ని ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. వినతి పత్రం అందజేసిన వారిలో చల్లా నాగేశ్వరరావు, బత్తిన శ్రీనివాసరావు, రంజాన్, ఉప్పుతోళ్ల అంజిబాబు, పలసా వెంకన్న, బత్తుల వెంకటేశ్వర్లు, పెయింటర్ బాబు, ఉప్పుతోళ్ల చిన్న దుర్గారావు, పెద్ద దుర్గారావు, జబ్బార్ మేస్త్రి, బత్తిన వెంకటేశ్వర్లు, షేక్ మౌలాలి ఉన్నారు.

జగన్ వ్యాఖ్యలకు జీవీ ఖండన

ప్రజాశక్తి - వినుకొండ : ఎన్నికల సందర్భంగా ఈవీఎం ధ్వంసం చేసిన కేసులో అరెస్టయి నెల్లూరు జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని సమర్ధిస్తూ మాజీ సిఎం జగన్ చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఖండించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. జగన్‌రెడ్డికి అధికారం పోయి ప్రెస్టేషన్లో అనైతిక వ్యాఖ్యలు చేస్తున్నారని, నోరు అదుపు తప్పితే ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్తారని అన్నారు. ఘోరమైన ఓటమికి గురైన జగన్ రెడ్డి ప్రజలకు మొహం చూపించలేక జైల్లో ఉన్న ఖైదీలకు మొహం చూపుతున్నారని ఎద్దేవ చేశారు. చంద్రబాబు నాయుడుని హెచ్చరించే అర్హత జగన్‌కు లేదన్నారు.

గ్రామాల్లో ప్రశాంతతకు సహకరించండి

ప్రజాశక్తి-ఈపూరు : వివాదాలకు తావు లేకుండా గ్రామాలు ప్రశాంతంగా ఉండేందుకు గ్రామస్తులు సహకరించాలని వినుకొండ రూరల్ సిఐ యు.సుధాకర్ అన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి ప్రభుత్వ కార్యాలయాల్లో వస్తువులు, శిలాఫలకాల ధ్వంసం లాంటి సంఘటనలు జరిగిన నేపథ్యంలో మండలంలోని కొచ్చర్ల గ్రామాన్ని సిఐతోపాటు ఎస్‌ఐ ఫిరోజ్, సిబ్బంది గురువారం రాత్రి సందర్శించారు. గ్రామస్తులకు పలు సూచనలు చేశారు.

ప్రజలకు జగన్ బహిరంగ క్షమాపణ చెప్పాలి : కాంగ్రెస్

ప్రజాశక్తి - మాచర్ల

వైసిపి అధినేత, మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసిన తప్పులను అంగీకరించి, ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి యరమల రామచంద్రారెడ్డి అన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జగన్ నెల్లూరులో అన్న మాటలు విడ్డురంగా, అహంకారంగా ఉన్నాయన్నారు. మూడు రాజధానులు, మద్యం, విధానం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్, ఇసుక విధానం వలన ప్రజలందరు నష్టపోయారని చెప్పారు. జగన్ తన పాలనలో చేసిన తప్పుడు నిర్ణయాలను ఇంకా సమర్ధించుకుంటున్నారని విమర్శించారు. ప్రజలకు అంతా మంచి చేశామని జగన్ అంటున్నాడని, మంచి చేస్తే ప్రజలు ఎందుకు ఓడించారో ఆత్మపరిశీలన చేసుకోకపోతే ఎలాగని ప్రశ్నించారు. రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో వైసిపి ఎమ్మెల్యేలు, ఆ పార్టీ నాయకులు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన ఫలితమే 11 సీట్లకు పరిమితం కావడమని అన్నారు. జగన్ తీరు మార్చుకోకుండా ఇలాగే ఉంటే తదుపరి ఎన్నికల్లోనూ ఫలితాలు ఇంత కంటే దారుణంగా ఉండటం ఖాయమన్నారు. సమావేశంలో ఎస్సీ సెల్ నాయకులు కొమ్ము కోటేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్ షకీర్ అలి పాల్గొన్నారు.



చట్టాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - విజయపురిసౌత్ : మాచర్ల మండలం కొప్పునూరు జెడ్‌పి పాఠశాల విద్యార్థులకు చట్టాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. హెచ్‌ఎం ఐ.వి.నాగమణి అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో విద్యా హక్కు చట్టం, బాల్య వివాహాలు నిరోధక చట్టం, లైంగిక, వేధింపులు గురించి ప్రముఖ న్యాయవాది వి.రాంబాబు అవగాహన కల్పించారు. మరికొన్ని చట్టాలపై పల్నాడు న్యాయ అవగాహన కౌన్సిలర్ జి.శ్రీనివాసరావు వివరించారు. అంగన్వాడీ సూపర్‌వైజర్ లీలావతి, కార్యకర్తలు, ఉపాధ్యాయులు నారాయణ, మధుబాబు, అప్పారావు, పాల్‌రాజు, శ్రీనివాసరావు, రామ్మోహన్ పాల్గొన్నారు.

కృష్ణానదిలో గుర్తుతెలియని మృతదేహం

ప్రజాశక్తి-తాడేపల్లి :సీతానగరం వైపు కృష్ణానదిలో సుమారు 55 సంవత్సరాల వయసు గల వృద్ధుని మృతదేహాన్ని స్థానికులు శుక్రవారం కనుగొని తాడేపల్లి పోలీసులకు సమాచారం అందించారు. మృతుని ఒంటిపై టవల్ మాత్రమే ఉంది. మృతదేహం పూర్తిగా కుళ్లిపోయి గుర్తుపట్టలేని విధంగా తయారైంది. తాడేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హోసన్నా ప్రార్ధనా మందిరం వివాదంపై కలెక్టర్ సమావేశం

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతి పరిధిలోని రాయపూడిలో హోసన్నా ప్రార్ధనా మందిరం వివాదం పై గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తుళ్లూరు ఎంపిడివో కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. రాజధానిలో సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణానికి హోసన్నా ప్రార్ధనా మందిరం అడ్డుగా ఉండడంతో గత టిడిపి ప్రభుత్వ హయాంలో వేరే చోట మందిరం నిర్మాణానికి సిఆర్‌డీఎ అధికారులు 25 సెంట్లు కేటాయించారు. ప్రార్ధనా మందిరం నిర్మాణానికి 2006లో విశ్వనాధరావు అనే వ్యక్తి 25 సెంట్లు స్థలాన్ని దానం చేశాడు. దీంతో ప్రార్ధనా మందిరం నిర్మాణం జరిగింది. సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణానికి మందిరం అడ్డుగా ఉండడంతో సిఆర్‌డిఎ అధికారులు టిడిపి హయాంలో 2018లో ప్రత్యామ్నాయంగా మందిరం పక్కనే 25 సెంట్లు స్థలం, నష్ట పరిహారంగా రూ .60 లక్షలు ఇవ్వగా నిర్మాణం కొంతమేర జరిగింది. అయితే హోసన్నా మందిరానికి కేటా యించిన స్థలాన్ని 1976లో వెంకటరాయుడు అనే వ్యక్తి వేణుగోపాల స్వామి గుడికి రాసి ఇచ్చారని, వీలునామా కూడా ఉందని రాయపూడి గ్రామస్తులు కొందరు సమావేశంలో కలెక్టర్ దష్టికి తీసుకొచ్చారు. ప్రత్యామ్నాయ స్థలంలో హోసన్న మందిరం నిర్మాణం వద్దంటూ అభ్యంతరం వ్యక్తం చేస్తూ 170 సంతకాలతో వారం రోజుల క్రితం ఆర్ డి ఓ కి అర్జీ అందజేశారు. దీంతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

మా ప్రాంతంలో ప్రార్ధనా మందిరం నిర్మాణం చేయవద్దని, వారంలో 4 రోజులు మైకులు పెట్టి ఇబ్బంది కలిగి స్తారని కొంతమంది కలెక్టర్‌కు విన్నవించారు. క్రిస్టియన్ కాలనీ వైపు చర్చి నిర్మించు కోవాలని సూచించారు. దీంతో ఇరుపక్షాల అభ్యంతరాలను కలెక్టర్ నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో ఆర్‌డి ఓ శ్రీకర్, సిఆర్‌డిఎ అధికారులు పాల్గొన్నారు. కాగా శ్రీ శైవక్షేత్రం పీఠాధిపతి శివస్వామి సమావేశంలో పాల్గొనేందుకు రాగా అధికారులు అంగీకరించలేదు.

సమావేశంలో కలెక్టర్ నాగలక్ష్మి, ఆర్ డి ఓ శ్రీకర్

ఉచిత ఇసుక సరఫరా హర్షణీయం

ప్రజాశక్తి - పొన్నూరు : రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు గృహ నిర్మాణానికి అవసరమైన ఇసుకను ఉచితంగా సరఫరా చేస్తామని ప్రకటించటం హర్షణీయం అని ఏఐటీయూసీ పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు అరే టి రామారావు అన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద శుక్రవారం జరిగిన సమావేశములో ఆయన ప్రసంగించారు. గత ప్రభుత్వ ఇసుక పాలసీ విధానానికి గృహ, ఇతర నిర్మాణ దారులు చాలా ఇబ్బందులు పడ్డారనిఅన్నారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని,పెండింగ్లో ఉన్న క్లైంలను వెంటనే పరిష్కరించాలని కోరారు. లబ్ధిదారులకు సంక్షేమ బోర్డు ద్వారా ఆర్థికసహాయం అందించాలని కోరారు.సమావేశములో నాయకులు గుంటూరు ఏడుకొండలు, ఎం. అంజిరెడ్డి, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

విత్తనాల షాపులలో అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని సిరిపురం గ్రామంలోని పలు విత్తనాల షాపులపై అధికారులు తనిఖీలు చేపట్టారు. జిల్లా కలెక్టర్ ఉన్నత ఆదేశాలు మేరకు ఇతనికీలు నిర్వహించినట్లు డిప్యూటీ తాసిల్దార్ కుంభ శ్రీనివాసు తెలిపారు. ప్రధానంగా విత్తనాలు విక్రయించే షాపులలో అధిక ధరలకు విక్రయించకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. తరాలు విక్రయాలపై ఎలాంటి అవకతవకలు జరిగినప్పటికీ షాపు లైసెన్స్ రద్దు చేస్తామని షాపు యజమాని హెచ్చరించారు. ఈ తనిఖీలలో మండల వ్యవసాయ శాఖ అధికారి మనవ నాగరాజు పాల్గొన్నారు.

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) :: మంగళగిరి

A.S. No. 26/2023

Between :

1) గుట్టి మంజుల
2) సత్రం మాధవి .... అప్పిలెంట్స్

మరియు

రైల్వే ఎంప్లాయీస్ మరియు ఇతరులు....రెస్పాండెంట్స్

టూ

1) ఆర్-1 : రైల్వే ఎంప్లాయీస్ కోఆపరేటివ్ సొసైటి, Rep. By ప్రెసిడెంట్ ఆంథోని డిడ్ రాజశేఖర్ నవులూరు (పోస్టు), మంగళగిరి (మండలం), గుంటూరు జిల్లా.

2) ఆర్-2 : దాసరి అంజన ప్రసాద్, తండ్రి : శ్రీరాములు, నివాసం డోర్ నెం.5-20-120, అరండల్‌పేట, గుంటూరు.

3) ఆర్-3 : దాసరి శ్రీలక్ష్మి, భర్త : అంజని ప్రసాద్, నివాసం డోర్ నెం.5-20-120, అరండల్‌పేట, గుంటూరు.

పై నెంబరు అప్పిల్ కేసు (A.S) ను అప్పిలెంట్స్ రెస్పాండెంట్స్ అయిన మీపై దాఖలు చేసియున్నారు. మరియు మీరు శ్రీ కోర్టు ముందుకు హాజరు నిమిత్తం పై అప్పీల్ కేసు ది.16-07-2024కు వాయిదా వేసియున్నారు. కావున మీరు నేరుగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని ది.16-07-2024న హాజరై మీ వాదనలను తెలుపవలెను. లేని యెడల మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు తీర్మానించెదరని తెలియజేయడమైనది.

"శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు"

దొడ్డక బ్రహ్మయ్య
అప్పిలెంట్స్ తరపు న్యాయవాది
మంగళగిరి. సెల్ నెం : 9849379667

IN THE COURT OF THE IST ADDITIONAL JUNIOR CIVIL JUDGE, TENALI

O.S. NO. 100/2022

Between :
Bank of India, Tenali Branch,
Tenali rep. by its constituted attorney
Holder and Chief Manager
Zonal Office, Vijayawada Plaintiff

And

Tadiparthy Seshu Kumar S/o. Lakshmandas, aged about 40 years, Door No. 19-1-41, Andhraratna Road, Muthimsettypalem, Tenali ... Defendant

NOTICE

పై నెంబరు దావాలో ఓ.యస్.నెం. 100/2022 లో మీకు కోర్టు ద్వారాను, రిజిష్టర్డు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు సమన్లు చేయించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు జారీ చేయవలసినదిగా శ్రీ కోర్టు వారు ఆర్డరు వేస్తూ ది.30-07-2024న వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు అనగా ది.30-07-2024న ఉదయం గం.10-30 నిమిషములకు మీరు స్వయంగా గానీ, మీ తరుపున లాయరు గారి ద్వారా గానీ కోర్టు వారి ఎదుట హాజరై, మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావా మరియు పైన తెల్పిన పిటీషనులో మీ పరోక్షమున విచారించి, తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా తేదీ : 30-07-2024
తెనాలి.
తేది: 05-07-2024.

గొరికపూడి బాబూరావు,
వాది తరుపున న్యాయవాది, తెనాలి.
సెల్ నెం. 94407 40044.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో

ఐ.ఏ. నెం. 897/2023 ఓ.యస్. నెం. 139/2016

Kallu Chinnapa Reddy and others .... Petitioners/ Plaintiffs

Vs

Kallu Chirra Reddy and others .... Respondents/ Defendants

To,

R-15 : Yeruva Narayanamma, W/o Narayana Reddy, D/o Zaddu Kotireddy, R/o Indian Nagar, Sattenapalli Road, Opposite Government School, Near YSR Statue, Narasaraopeta Town & Mandal, Guntur Dist. A.P.

పై నెంబరున పిటీషనర్/వాది మీ మీద పిటీషన్ పరిహారముల నిమిత్తం పిటీషన్ (Under Order 1, Rule 10 (2) and Section 151 of CPC) దాఖలు చేసినందుకు మీకు నోటీసు నిమిత్తం తేది. 26-7-2024కి వాయిదా వేసియున్నారు. వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదాతేది : 26-7-2024

వై.సాంబశివరావు,
పిటీషనర్లు/వాదులు తరపు అడ్వకేట్,
కందుకూరు. **కందుకూరు, ప్రకాశంజిల్లా.**

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.యస్. నెం. 337/2023

బిట్వీన్ :
Daggumalli Salmon Raju ...వాది

ఎదిరి

Panchadula Naga Lakshmi ... ప్రతివాది

To,
Panchadula Naga Lakshmi w/o Ramesh Babu, D. NO. 2-12 34, Backside of Andhra Bank, Nidubrolu, Ponnuru Mandel Guntur Dist

పై నెంబరు దావాలో మీకు శ్రీ కోర్టుద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసినదగా పై కోర్టు వారు ఆర్డరు వేస్తూ ది. 23-7-2024 వ తేదీకి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం గం.10-30 ని॥లకు మీరు స్వయంగా గాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా: 23-7-2024

Gona Punyavath.
వాది తరపు అడ్వకేట్, తెనాలి
సెల్ నెం. **9885 25 1193**

పొలం డాక్యుమెంట్ పోయినది

కందుల రాజేశ్వరి భర్త సిద్దయ్య లకు చెందిన పొలం డాక్యుమెంట్ పోయినది. డోకిపర్రు గ్రామ రెవెన్యూ పరిధిలోని, సర్వే నెంబర్ 43/1ఏ1 లో 0.26 సెంట్లు, డాక్యుమెంట్ నెంబర్ 3673/2015, సర్వే నెంబర్ 43/1ఏ1 లో 0.51 సెంట్లు, డాక్యుమెంట్ నెం: 3406/2015 లకు సంబంధించిన డాక్యుమెంట్ పోయినది. 5/6/2024 తేదీన గుంటూరులోని స్తంభాల గురువు నుండి పట్టాభిపురం ఆటోలో వెళుతుండగా జారి పడిపోయింది. దొరికిన వారు కింది అడ్రస్ లో సంప్రదించగలరు.

కందుల రాజేశ్వరి, డోకిపర్రు
సెల్ నెంబర్:**7989399427.**

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

A.S. No: 59/2023

కల్లూరి వెంకట రమణ ...అప్పీలెంట్

వర్సెస్

కల్లూరి ఆనంద లక్ష్మి వగైరా ... రెస్పాండెంట్స్

To

R1, కల్లూరి ఆనందలక్ష్మి,
W/o.చినవెంకట రమణ,
R2, కల్లూరి అయ్యప్ప,
S/o. చిన వెంకటరమణ,
R3, పువ్వాడ శివ పార్వతి,
W/o. వీరాంజనేయులు,
R4, కల్లూరి లక్ష్మి శివ సాయిరామ్
S/o. చిన వెంకట రమణ, 1 to 4
R/o. D.No.2-12-96,రాజ్యలక్ష్మి నగర్, 1వ లైను, స్థంభాల దరువు, గుంటూరు టౌను, గుంటూరు జిల్లా.

పై నెంబరు అప్పీలెంట్ అపీల్ దావా పరిహారం కోరి అపీల్ దావా దాఖలు చేసి ఉన్నాడు. కావున మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యడల **తే.01-08-2024 ది ఉదయం గం॥10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనవలెను. లేనియడల మీకు పరోక్షమున తీర్మానం చేయబడును.

వాయిదా తేది : 01-08-2024

ఇట్లు:**వడ్డమాని శ్రీనివాసశాస్త్రి,** B.L.,
దరిశి అడ్వకేట్, దరిశి, ప్రకాశం జిల్లా.
తేది : 05-07-2024 సెల్: 9440109385

IN THE COURT OF THE MACT CUM XXIV ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT AT :: HYDERABAD

O.P. No. 91 of 2022

BETWEEN
Gutla Sai @ Sai Siddu ...PETITIONER

AND

M/s. Zoom Car India Pvt.Ltd., & Others ... RESPONDENTS

To,
1. Avvaru Naveen, S/o. Srinivas Rao, Age: 25 Years, R/o: D.No.8-165, Guntur District, Pin-522503 ...R3

Whereas the above named Petitioners have filed the above O.P. against you and another for grant of compensation under the M. V. Act.

Please take notice that the above O.P. stands posted to **25-07-2024** for your,appearance, you are required to appear before Hon'ble Court at **10:30** a.m. on the above date either in person or through an advocate, failing which the matter will be decided exparte.

// BY ORDER OF THE COURT //

C.SATISH KUMAR REDDY
ADVOCATE
Plot NO:36/1#3-125/36
Shanthinagar Colony, Uppal,
Hyderabad-39

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

A.S. No: 59/2023

కల్లూరి వెంకట రమణ ...అప్పీలెంట్

వర్సెస్

కల్లూరి ఆనంద లక్ష్మి వగైరా ... రెస్పాండెంట్స్

To

R15, కల్లూరి భూలక్ష్మి,
W/o. లేటు ప్రసాద్ లింగం @ పిచ్చయ్య, **C/o.** పెపెటి బాల కోటమ్మ **D.No.1-100**/ఎ, సిరిగిరిపాడు (గ్రామం), వెల్దుర్తి (మం), పల్నాడు జిల్లా.

పై నెంబరు అప్పీలెంట్ అపీల్ దావా పరిహారం కోరి అపీల్ దావా దాఖలు చేసి ఉన్నాడు. కావున మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యడల **తే.01-08-2024 ది ఉదయం గం॥10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనవలెను. లేనియడల మీకు పరోక్షమున తీర్మానం చేయబడును.

వాయిదా తేది : 01-08-2024

ఇట్లు:**వడ్డమాని శ్రీనివాసశాస్త్రి,** B.L.,
దరిశి అడ్వకేట్, దరిశి, ప్రకాశం జిల్లా.
తేది : 05-07-2024 సెల్: 9440109385

CHANGE OF NAME

I, GAVINI RAMYA, W/o.HARISCHANDRA PRASAD NADENDLA, Resident of F.No. 101, Preethi Hyble Apartment, 1st Lane Navabharath Nagar, Guntur, Guntur District., A.P., India do hereby solemnly affirm as follows: That my original name is GAVINI RAMYA (BEFORE MARRIAGE) and Aadhar No. 7364 0998 8099 in my Name mentioned as GAVINI RAMYA. But my Passport No.L9055449 in my name mentioned as NEDENDLA RAMYA (AFTER MARRIAGE). I do hereby declare that the above mentioned both names GAVINI RAMYA and NEDENDLA RAMYA are one and same and belongs to me only. What I have stated is true and correct and nothing has been and if any thing is found false in it. I will be responsible to discharge the same.

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. No: 937/2023

A.S. No: 59/2023

కల్లూరి వెంకట రమణ ... పిటీషనరు

వర్సెస్

కల్లూరి భూ లక్ష్మి వగైరా ... రెస్పాండెంట్స్

To

R1, కల్లూరి భూలక్ష్మి
W/o. లేటు ప్రసాద్ లింగం **@** పిచ్చయ్య,
R2, కల్లూరి మనోహరు,
S/o. లేటు ప్రసాద్ లింగం **@** పిచ్చయ్య,
R3, కల్లూరి అనుష్కా,
D/o. లేటు ప్రసాద్ లింగం **@** పిచ్చయ్య,
1 to 3 R/o. C/o. పెపెటి బాల కోటమ్మ **D.No.1-100**/ఎ, సిరిగిరిపాడు (గ్రామం), వెల్దుర్తి (మం), పల్నాడు జిల్లా.

పై నెంబరు పిటీషనరు మీలో 2 మరియు 3 వారలు మైనర్లు అయినందున మీలో 1వ వారిని గార్డియన్‌గా నియమించమని కోరుతూ పిటీషన్ దాఖలు చేసి ఉన్నాడు. కావున మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యడల **తే.01-08-2024 ది ఉదయం గం॥10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనవలెను. లేనియడల మీకు పరోక్షమున తీర్మానం చేయబడును.

వాయిదా తేది : 01-08-2024

ఇట్లు:**వడ్డమాని శ్రీనివాసశాస్త్రి,** B.L.,
దరిశి అడ్వకేట్, దరిశి, ప్రకాశం జిల్లా.
తేది : 05-07-2024 సెల్: 9440109385

మహారాజశ్రీ జిల్లా కన్స్యూమర్ డిస్ప్యూట్స్ రెడ్రేస్సల్ ఫోరం-1, కృష్ణాజిల్లా, మచిలీపట్టణం.

C.C.No. 29 of 2024.

బిట్వీన్ :
కడవకొల్లు పోతయ్య .... ఫిర్యాదిదారు

మరియు

కాకుమను కృష్ణ, మేనేజింగ్ డైరెక్టర్, శ్రీ షిర్డీసాయి బృందావనం అవెన్యూస్ ప్రైవేటు లిమిటెడ్, గుంటూరు. ....అపోసిట్ పార్టీ

టూ.
కాకుమను కృష్ణ, తండ్రి పేరు : రామ కోటయ్య, హిందూ, మేనేజింగ్ డైరెక్టర్, శ్రీ షిర్డీసాయి బృందావనం అవెన్యూస్ ప్రైవేటు లిమిటెడ్., ఆఫీస్: # 26-1-77, 2వ ఫ్లోర్, NVR కాంప్లెక్స్, మూడు బొమ్మల సెంటర్. గుంటూరు-522004. ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు లో పై అడ్రసులో గల అపోసిట్ పార్టీకి నోటీసు నిమిత్తం ది. 31-7-2024 వ తేదీకి వాయిదా అయి వున్నది. కావున పై అడ్రసు గల అపోసిట్ పార్టీ ది.31-7-2024 వ తేదీన ఉదయం గం. 10-30 ని.లకు పై "జిల్లా కన్స్యూమర్ డిస్ప్యూట్స్ రెడ్రేస్సల్ ఫోరం-1" వారి యెదుట స్వయముగా గాని, అడ్వొకేటు గారి ద్వారా గాని హాజరు అయి ఏమైనా అభ్యంతరములు ఉన్న ఎడల తెలియ జేయవలయును. లేనియెడల మీ పరోక్షమందు తదుపరి గ్రంథములు జరపబడునని ఇందుమూలంగా తెలియచేయడమైనది.

(శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం).

ది.5-7-2024 **ఇట్లు**
మచిలీపట్టణం. **కూనపరెడ్డి శ్రీనివాసరావు,**
ఫిర్యాదిదారు తరుపున అడ్వకేటు,
మచిలీపట్టణం.

కోర్టు అవరణలో నిరసన తెలియజేస్తున్న న్యాయవాదులు

నూతన క్రిమినల్ చట్టాన్ని రద్దు చేయాలి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన క్రిమినల్ చట్టాన్ని రద్దు చేయాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సత్తెనపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాలుగు కోర్టుల పరిధిలోని న్యాయవాదులు శుక్రవారం కోర్టు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. తాలుకా కోర్టు ప్రాంగణంలో ఉన్న న్యాయ దేవత విగ్రహం వద్ద నిరసనలో వారు మాట్లాడుతూ కొత్త చట్టాలు చేసేటప్పుడు న్యాయవాదులతో చర్చించి చట్టాలను రూపొందించాలని, అయితే కేంద్రం ఇలాంటి ప్రక్రియను పాటించలేదని అన్నారు. ఈ చట్టాలను రద్దు చేసేవరకూ ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బండ్ల రవి, న్యాయవాదులు దివ్వెల శ్రీనివాసరావు, జొన్నలగడ్డ విజయ్ కుమార్, పోతల రవి, బాలకోటయ్య, జూపల్లి శేషయ్య, ఉడుముల విద్యాసాగర్‌రెడ్డి, హారీష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

స్కీమ్ వర్కర్లు, కార్మికులపై వేధింపులు మానుకోకుంటే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం

ప్రజాశక్తి - అమరావతి/బెల్లంకొండ : చాలీచాలని వేతనాలతోనే పనిచేస్తూ ప్రజలకు ప్రభుత్వ సేవలు, పథకాలు అందిస్తున్న స్కీమ్ వర్కర్లపై అధికార పార్టీ నాయకులు వేధింపులు ఆపాలని సిఐటియు డిమాండ్ చేసింది. ఈ మేరకు సిఐటియు అమరావతి మండల కార్యదర్శి బి.సూరిబాబు శుక్రవారం ఒక ప్రకటన జారీ చేశారు. అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, మధ్యాహ్న భోజనం, పంచాయతీ కార్మికులపై అధికార పార్టీ నాయకులు ఒత్తిడి చేస్తున్నారని, తమ పార్టీ అధికారంలోకి వచ్చినందున తమ వారిని నియమించుకుంటామని అంటున్నారని, అందుగాను ఇప్పుడున్న వారు రాజీనామా చేయాలని బెదిరించడంతోపాటు మానసికంగానూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. ఈ పద్ధతి మార్చుకోకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఇప్పటికే వేధింపులు తాళలేక అనేకమంది స్కీం వర్కర్లు మానసికంగా కంగిపోయి అనారోగ్యానికి గురవుతున్నారని, కొన్ని ప్రాంతాల్లో గుండెపోటుకు గురై ఆస్పత్రుల పాలవుతున్నారని పేర్కొన్నారు. నూతన ప్రభుత్వంలో తమ సమస్యలు పరిష్కారమవుతాయని స్కీమ్ వర్కర్లు, కార్మికులు ఆశతో ఉండగా దానికి భిన్నంగా అధికార పార్టీ నాయకులు వారి ప్రతాపం చూపుతున్నారని, ఈ ధోరణి మార్చుకోవాలని కోరారు.

అమ్మ పేరుతో ఒక్క మొక్క నాటండి

ప్రజాశక్తి - వినుకొండ : అమ్మ పేరుతో ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కోరారు. అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమాన్ని మున్సిపల్

మునిసిపల్ అధికారులు శుక్రవారం చేపట్టగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. అమ్మను చూసుకున్నంత జాగ్రత్తగా మొక్కలను సంరక్షించాలని కోరారు. ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి, కమిషనర్ టి.కృష్ణవేణి, అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

షరాఫ్.. రూ.29.80 లక్షలు ఉఫ్..

- ఉద్యోగి జేబులోకి మున్సిపల్ నిధులు
- ఏడాదిగా కౌన్సిల్ సమావేశాల్లో ప్రస్తావిస్తున్నా పట్టించుకోని వైనం
- అవినీతి రూ.2.40 లక్షలేనని సమర్థన
- పనిచేయని 40 మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకూ జీతాలు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

లక్షకు పైగా జనాభాను కలిగి గ్రేడ్-1 మున్సిపాల్టీగా ఉన్న చిలకలూరిపేటకు పన్నులు, ప్రభుత్వ గ్రాంట్ల రూపంలో కోట్లాది రూపాయలు వస్తున్నాయి. అయితే ఈ సొమ్ము పట్టణ అభివృద్ధికి ఖర్చుకాకుండా కొందరు అవినీతి అధికారుల జేబుల్లోకి చేరుతోంది. మున్సిపల్ ఖాజానా మాత్రం ఖాళీగా ఉంటోంది. మున్సిపల్ ఖాతాకు జమవ్వాల్సిన రూ.లక్షల నగదు దారిమళ్లుతున్నా మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఆరోపణలు వస్తున్నాయి.

మున్సిపాల్టీలోని షరాఫ్ (క్యాష్ కౌంటర్) విభాగం నుండి రూ.లక్షల్లో నిధులు గోల్‌మాల్ అవుతున్నాయని గతేడాది జులై, ఆగస్ట్ నెలల్లో జరిగిన కౌన్సిల్ సమావేశాల నుండి గతనెలాఖర్లో జరిగిన సమావేశం వరకూ కౌన్సిలర్ గంగా శ్రీనివాసరావు చెబుతూ వచ్చారు. అయితే దీన్నేవరూ పట్టించుకోలేదు. రూ.29.80 లక్షలు పక్కదారి పట్టాయని ఆరోపణలు రాగా అంతలేదని, కేవలం రూ.2.40 లక్షలే పక్కదారి పట్టాయని గతేడాది ఆగస్టు సమావేశంలో కమిషనర్ బదులిచ్చారు. వాటిని త్వరలోనే రికవరీ చేస్తామనీ చెప్పడం అప్పట్లో సంచలనమైంది. అయితే గత ఐదేళ్లుగా మున్సిపల్ క్యాష్ కౌంటర్‌లో ప్రజలు చెల్లించిన వివిధ రకాల పన్నుల్లో నుండి రూ.29.80 లక్షలను ఓ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి మూడు దఫాలుగా కాజేశారని,

ఇందుకుగాను నకిలీ రసీదులు ఇచ్చారని ఆరోపణలున్నాయి. అయితే ఈ విషయం బయటకొచ్చినా సమగ్ర విచారణ మాత్రం చేపట్టలేదు. అరకొర విచారణతో సరిపుచ్చారు.

ప్రతిఏటా రూ.కోట్లలో లావాదేవీలను మున్సిపల్ షరాఫ్, అకౌంటెంట్, మేనేజర్, కమిషనర్లు పర్యవేక్షిస్తారు. దఫాల వారీగా లెక్కలు, ఖజానాలో సొమ్ము వివరాలను ఆడిటర్లు తనిఖీ చేస్తారు. అయినా ఇన్ని లక్షల రూపాయలు కాజేయడం, రసీదుల్లోనూ ఏవి నకిలి? ఏవి సరైనవే తేలకపోవడం అనుమానాలకు తావిస్తోంది. మరోవైపు ఈ వివాదం కారణంగా మున్సిపల్ మేనేజర్‌కు జీతం చెల్లింపు నిలిపేయగా పన్నులు, మున్సిపల్ అద్దె వసూళ్లనూ పెండింగ్‌లో పెట్టడం గమనార్హం. ఇదిలా ఉండగా మూడేళ్ల కిందట నీటి సరఫరా, విద్యుత్ దీపాలు, ఇంజినీరింగ్ విభాగాల్లో 70 మంది ఉద్యోగులను తీసుకున్నారని, వారిలో 40 మంది మాజీ మంత్రి తాలూకా కాగా వారికి విధులు నిర్వహించకుండానే జీతాలిచ్చారనే విమర్శలూ ఉన్నాయి. ఒక్కో ఉద్యోగికి రూ.12-14 వేలను చెల్లిస్తున్నారని, ఈ మొత్తం కూడా అవినీతి కింద లెక్కేనని విమర్శలు వస్తున్నాయి. ఒకవైపు ఆర్థికంగా ఇంత అవినీతి జరుగుతుంటో మరోవైపు నిధుల కోసం స్థానిక గాంధీ పార్కును గుంటూరులోని పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో తనఖా పెట్టే స్థితికి మున్సిపాల్టీని దిగజార్చారనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించాలని, నిధుల స్వాహా, ఇతర అవినీతిపై సమగ్ర విచారణ చేయడంతోపాటు నిధులను రికవరీ చేయాలని స్థానికులు కోరుతున్నారు.

జగన్ మాచర్లకొస్తే పిన్నెల్లి మంచేమిటో చూపిస్తా

- రౌడీయిజంతో వేధించిన వారు మంచివారా?
- అవినీతి చేసినవారు, సహకరించిన వారిపైనా విచారణ : ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్లలో ప్రజావేదికను ఏర్పాటు చేస్తానని, వేదికకు పిన్నెల్లి బ్రదర్స్ బాధితులను పిలిపిస్తానని, వారి మంచితనం ఏమిటో చూసేందుకు వస్తారా? అని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి సవాల్ విసిరారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని నెల్లూరు జిల్లా జైలులో పరామర్శించిన అనంతరం జగన్‌మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించారు. రౌడియిజం, ప్రతి పక్షనాయకులపై తప్పుడు కేసులు నమోదు చేయించటం, వేధింపులకు గురిచేయటం, దౌర్జన్యం, దోపిడి, ఆక్రమాలు చేసేవారు వైసిపి వారి భాషలో మంచివారా? అని నిలదీశారు. గడిచిన ఐదేళ్ల వైసిపి పాలనలో అనేక మంది బిసిలు, ఎస్‌సిలు హత్యలకు గురైనటువంటి సందర్భాల్లో బయటకు రాని జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పుడు రామకృష్ణారెడ్డిని పరామర్శించేందుకు రావటం, మంచివాడంటు కితాబివ్వటంపై ఏమిటన్నారు. తన దొంగల ముఠాలోని ఒక రౌడి, కబ్జాకోరుకు అన్యాయం జరిగిదంటూ జగన్‌మోహన్‌రెడ్డి పరామర్శించటాన్ని ప్రజలు

అసహ్యించుకుంటున్నారని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో విధ్వంసం చేసి, అప్పుల పాలు చేసిన వారికి ప్రస్తుత ప్రభుత్వం అధికారం చేపట్టిన నెలలోనే పథకాలు అమలు చేయలేదంటూ విమర్శించటానికి నోరెలా వచ్చిందన్నారు. రూ.8.5 లక్షల కోట్ల అప్పు, తవ్వే కోద్ది పెరుగుతున్న అప్పులు, అవినీతి, ఆక్రమాల చిట్టా, ప్రజల నెత్తిన పన్నుల వడ్డణ, ధరల స్థిరీకరణకు నిధికి రూ.3,500 కోట్ల కేటయించకపోవడం వంటివి మర్చిపోయి జగన్ మాట్లాడుతున్నారని, ప్రజల పక్షాన మాట్లాడుతున్నట్లు నటిస్తున్నారని విమర్శించారు. ఉపాధి హామీ పనులు చేపట్టకుండా శ్రామికులను నష్టపర్చినారని, ఇసుక సరిగా ఇవ్వకుండా భవన నిర్మాణ కార్మికులను ఇబ్బంది పెట్టారని, అమరావతిపై తప్పుడు ప్రచారంతో రియల్ ఎస్టేట్‌ను దెబ్బతీశారని, భవన నిర్మాణ కార్మికులకు పనుల్లేకుండా చేశారని దుయ్యబట్టారు. వైసిపి మూకలు తాడేపల్లిలోని టిడిపి రాష్ట్ర కార్యాలయాన్ని, మాచర్లలోని కార్యాలయాన్ని ధ్వంసం చేశారని అన్నారు. టిడిపి హింసను ప్రేరపించదు గనకే జగన్ రోడ్లపై స్వేచ్ఛగా తిరుగుతున్నారని అన్నారు. గనులు, లిక్కర్, గ్రానేట్, ప్రభుత్వ, ప్రవేట్ ఆస్తుల ఆక్రమణ, దోపిడి, దౌర్జన్యాలు చేసిన పిన్నెల్లి బ్రదర్స్ వ్యవహారంపైన, వారికి సహకరించిన వారిపైన విచారణ చేపట్టనున్నట్లు ప్రకటించారు. సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కె.దుర్గారావు, బి.శ్రీనివాసరావు, వై.కేశవరెడ్డి, ఎస్.కుమార్, ఎం.వెంకటరామిరెడ్డి, కౌన్సిలర్ మదార్‌సాహెబ్, మున్నా రాంబాబు, ఎన్.వీరాస్వామి, జి.శ్రీనివాసయాదవ్, పి.బ్రహ్మానాయుడు, సురేష్, ఆంజి, లాలా, వినోద్, కె.అనంతరాములు, కె.శివ పాల్గొన్నారు.

నూతన చట్టం వాహన రంగానికి పెనుభారం

- ఆటో కార్మికుల నిరసన - స్థానిక సమస్యలపై ఆర్‌డిఒ, కమిషనర్‌కు వినతి
- లోడింగ్, అన్‌లోడింగ్ సమయాల్లో రుసుమేమీ చెల్లించనవసరం లేదని కమిషనర్ స్పష్టం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

రవాణా రంగానికి పెను భారంగా మారిన నూతన మోటారు వాహనచట్టంలోని 106/1, 106/2 సెక్షన్‌లను రద్దు చేయాలని ఆటో కార్మికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు చేయుత ట్రాలీ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సత్తెనపల్లి ఆర్డీవో వి.మురళీకృష్ణ, మున్సిపల్ కమిషనర్ కె.షమీకి శుక్రవారం వినతి పత్రాలిచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ పల్నాడు జిల్లా కార్యదర్శి ఎం.హరిపోతురాజు మాట్లాడుతూ ఇప్పటికే అనేక భారాలతో సతమతమవుతున్న రవాణా రంగాన్ని కొత్తగా తెచ్చిన చట్టాలతో మరింతగా కుంగదీయబూనుకుందని కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. అధిక పెనాల్టీలు వేయటమే కాకుండా చిన్నచిన్న తప్పులకు కూడా భారీ స్థాయిలో శిక్షలు వేయటానికి అనుకూలంగా నూతన చట్టాన్ని తెచ్చారని మండిపడ్డారు. ఆటోస్టాండ్‌లో పార్కింగ్ స్థలం ఆక్రమణ గురవుతున్న సమస్య గురించి, వాహనదారుల వద్ద వసూలు చేస్తున్న ఆశీలు సమస్య గురించి సత్తెనపల్లి మున్సిపల్ కమిషనర్‌కు వివరించారు. 2020 నుంచి మెయిన్ రోడ్‌లోని ఆర్ అండ్ బి బంగ్లాను అనుకొని ఉన్న ఖాళీ స్థలంలో అప్పటి మున్సిపల్ కమిషనర్, సిఐ అనుమతితో వాహనాలను పార్కింగ్ చేసుకుంటున్నామని, అయితే కొన్ని నెలలుగా కొలిమి కార్మికులు ఆటో పార్కింగ్ స్థలంలో పాకాలు వేసుకొని వారి వృత్తిని కొనసాగించడం వల్ల ఆటోలను పార్కింగ్‌కు స్థలం సరిపోవటం లేదని చెప్పారు. భవిష్యత్తులో మరికొందరు ఆ స్థలంలో వ్యాపార నిమిత్తం ఆక్రమిస్తే ఆటో పార్కింగ్ స్థలాలకు మరిన్ని ఇబ్బందులు ఏర్పడతాయని వివరించారు. ఈ సమస్యను పరిష్కరించాలని

ఆర్డీఓకు వినతిపత్రం ఇస్తున్న ఆటో యూనియన్ నాయకులు

విన్నవించగా కమిషనర్ స్పందిస్తూ ఆటో పార్కింగ్ స్థలాన్ని ఆక్రమించుకున్న ప్రాంతాన్ని పరిశీలించాలని టౌన్‌ప్లానింగ్ అధికారిని ఆదేశించారు. సరుకు లోడింగ్, అన్లోడింగ్ సమయాల్లో వాహనదారుల వద్ద నుంచి రుసుం వసూలు చేయాలని తాము చెప్పలేదని, వాహనదారులు ఆశీలు వసూలు చేసే వారికి లోడింగ్, అన్లోడింగ్ సమయాల్లో రుసుమేమీ ఇవ్వొద్దని కమిషనర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ సహాయ కార్యదర్శి జె.రాజ్‌కుమార్, యూనియన్ డివిజన్ అధ్యక్షులు ఎన్.రాజేంద్ర, ట్రెజరర్ కె.పోలయ్య, సభ్యులు ఎస్.సైదేశ్వరరావు, బి.వీర్రాజు, టి.అశోక్, కె.నాగేశ్వరరావు, ఒ.శ్రీను, జి.నాగేశ్వరరావు, పి.వెంకటేశ్వర్లు, టి.వెంకట్రావు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

ప్రజాశక్తి - తుళ్లూరు

వైద్యులు రోగం వచ్చాక వైద్యం చేస్తే పారిశుధ్య కార్మికులు రోగాలు రాకుండా కాపాడే సామాజిక వైద్యులని రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఎం రవి అన్నారు. పారిశుధ్య కార్మికులకు రెండు నెలల పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. గ్రామాలలో దుర్గంధం వెదజల్లే చెత్తను ఎత్తుతూ, ప్రజలను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మార్చేందుకు అలుపెరగక కష్టపడుతున్న కార్మికులు నెలనెలా సక్రమంగా జీతాలు అందక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. శుక్రవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం కమిటీ సమావేశం సంఘం అధ్యక్షురాలు చెరుకూరి సుశీల అధ్యక్షతన జరిగింది. సమావేశంలో రవి మాట్లాడుతూ మూడో నెల గడుస్తున్నా పారిశుధ్య కార్మికులకు సి ఆర్ డి ఎ అధికారులు జీతాలు చెల్లించకపోతే ఏమి తిని గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరుస్తారని ప్రశ్నించారు? కార్మికులు ఆందోళన చేస్తే తప్ప జీతాలు ఇవ్వడం లేదని,ఇది సి ఆర్ డి ఎ అధికారులకు ఆనవాయితీగా మారిందని విమర్శించారు. కార్మికుల పట్ల అధికారులు ఇంత నిర్లక్ష్యం వహించడం ఏమాత్రం సరైంది కాదన్నారు. తమ ప్రాణాలను పణంగా పెట్టి పారిశుధ్యాన్ని మెరుగుపరుస్తుంటే వారిపై కక్ష సాధింపు చర్యలకు దిగటం, దూర గ్రామాలకు పంపించి, మంచినీళ్ళు, ఆహారం అందకుండా ఇబ్బందులకు గురి చేయడం అత్యంత దుర్మార్గమని అన్నారు. ఇప్పటికైనా కార్మికులపై వేధింపులు మానుకొని వారిపై పని భారం తగ్గించాలని, రాజధానిలో పనులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచాలని రవి కోరారు. చాలీ,చాలని జీతాలతో వెట్టి చాకిరీ చేస్తున్న రాజధాని పారిశుధ్య కార్మికులను ఆప్కాస్ లోకి తీసుకొని వారి జీతాలను పెంచి, కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు కొత్త ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. కార్మికులకు జగన్ ప్రభుత్వం నిలిపివేసిన సామాజిక పెన్షన్ ను కొత్త ప్రభుత్వం పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంకై మంత్రులు, ప్రజాప్రతినిధుల వద్దకు రాయబారాలు నిర్వహించనున్నట్లుగా రవి తెలిపారు. సమావేశంలో రాజధాని లోని వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు,సంఘం నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సంఘం గౌరవ అధ్యక్షులు రవి

మాట్లాడుతున్న రాధిక

మున్సిపల్ హైస్కూల్లో కెరీర్ గైడెన్స్ సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక సంజీవ నగర్‌లోని డాక్టర్ పిపిడి ఎంసి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసం, కెరీర్ మార్గదర్శకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ప్రధానోపాధ్యాయురాలు కె.ప్రమీల అధ్యక్షతన జరిగిన సదస్సులో కెరీర్ కౌన్సిలింగ్ ట్రైనర్ డాక్టర్ వీర రాఘవరావు విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, కెరీర్ మార్గదర్శకాలు, నాయకత్వ లక్షణాల గురించి విపులంగా వివరించారు. విద్యార్థులకు కలిగిన సందేహాలను నివృత్తి చేసి, ఉన్నత స్థాయి ఎదుగులకు అవసరమైన సలహాలను అందించారు. కార్యక్రమంలో స్టెప్ మేనేజర్ బి.రాధిక, సూపరింటెండెంట్ సిహెచ్.శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతుల శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న ఎఒ ప్రేమ సాగర్

రైతులకు ప్రత్యేక శిక్షణ

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి మండలం నందివెలుగు గ్రామ రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ), గుంటూరు వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రువారం రైతులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. రైతులకు ఎరువులపై అవగాహన ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి జి ప్రేమ సాగర్ తెలిపారు. కార్యక్రమంలో లాం కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త డాక్టర్ గంగా దేవి రైతులకు సమతుల్య ఎరువుల యాజమాన్యంపై తగు సూచనలు చేసారు. మట్టి పరీక్షల ఆధారంగా తగు మోతాదులో ఎరువుల వాడకంపై అవగాహన కల్పించారు. ఆత్మ జిల్లా డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ డి వెంకటేశ్వర్లు వరి యాజమాన్య పద్ధతులపై రైతులకు సూచనలు, సలహాలు చేశారు. కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం ఎఈఒ మోహన్, గ్రామ వ్యవసాయ సహాయకులు మౌనిక, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగిన లోకేష్ ప్రజాదర్బార్

ప్రజాశక్తి-తాడేపల్లి : ఉండవల్లి తన నివాసంలో మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ శుక్రవారం కొనసాగింది. సమస్యల పరిష్కారానికి పెద్దఎత్తున రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు తరలివస్తున్నారు. లోకేష్‌కు అర్జీలు అందజేసి తమ సమస్యలను విన్నవించుకుంటున్నారు. వృద్ధులు, వికలాంగులు పింఛన్ల కోసం, యువత ఉద్యోగాల కోసం, విద్యా వైద్య సహాయం కోసం లోకేష్‌ను వేడుకుంటున్నారు. తాడేపల్లి పట్టణం సీతానగరంకు చెందిన పలువురు యువకులు గంజాయి మత్తులో దాడులకు పాల్పడుతూ స్థానికులకు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, వారిపై తగు చర్యలు తీసుకోవాలని బాధితులు ఆంజనేయప్రసాద్, ఎం.అఖిల్ శుక్రవారం లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. కట్ట భరత్ అనే వ్యక్తి కత్తితో తనపై దాడి చేయగా గాయపడినట్లు లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. విద్యుత్ బిల్లు అధికంగా వచ్చిందని గత ప్రభుత్వం తొలగించిన రేషన్ కార్డును పునరుద్ధరించాలని మంగళగిరికి చెందిన బి.వీరభద్రరావు మంత్రి లోకేష్‌కు అర్జీ అందజేశారు. అదే పట్టణానికి చెందిన పి.పార్వతి తనకు వితంతు పింఛను అందజేయాలని అర్జీ అందజేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని లోకేష్ హామీనిచ్చారు.

సమావేశంలో మాట్లాడుతున్న యూనియన్ నాయకులు చెంగయ్య

కార్మికులకు పని భద్రత కల్పించాలి

ప్రజాశక్తి - మంగళగిరి

మున్సిపల్ కార్మికులకు పని భద్రత కల్పించాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ మంగళగిరి కార్పొరేషన్ కార్యదర్శి ఎస్ ఎస్ చెంగయ్య అన్నారు. శుక్రవారం రాత్రి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ సిఐటియు సమావేశం స్థానిక సిఐటియు కార్యాలయంలోమున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి యూనియన్ పట్టణ అధ్యక్షులు పేరం. పూర్ణచంద్రరావు అధ్యక్షత వహించారు. సమావేశంలో ఎస్ ఎస్.చెంగయ్య మాట్లాడుతూ కార్మికులకు పని భద్రత కల్పించాలని, 21 వేల జీతం కొనసాగించాలని, ఈ ఎస్ ఐ, ఈపీఎఫ్ సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం కాజా ఈవోకు వినపత్రం అందజేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్షులు ఎం.బాలాజీ యూనియన్ నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

విద్యార్థులకు భోజన ప్లేట్లు పంపిణీ

ప్రజాశక్తి - తెనాలి : పట్టణానికి చెందిన లయన్స్ క్లబ్ ఆఫ్ తెనాలి స్నేహ ఆధ్వర్యంలో స్థానిక నాజరుపేటలోని లూథరన్ అప్పర్ ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన స్టీల్ ప్లేట్లను పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షులు ఎన్ కృష్ణ మోహనరావు మాట్లాడుతూ క్లబ్ సభ్యులు కె రమేష్ కృష్ణ పుట్టినరోజు సందర్భంగా కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. క్లబ్ వ్యవస్థాపకులు కె సుబ్రమణ్యం మాట్లాడుతూ క్లబ్ తరపున విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పిఆర్ ప్రియదర్శని, క్లబ్ ఉపాధ్యక్షులు రమేష్ కష్ణ, డాక్టర్ కె రాజ్ కుమార్, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు ఎన్ శ్రీ కుమార్, ఉపాధ్యాయులు ఎంవి రఘునాధరావు జె శశికళ, ఎం నాగలక్ష్మి, కె బి సరస్వతి పాల్గొన్నారు.

రైతులకు వరి విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎవో శ్రీ రంజని

సబ్సిడీపై వరి విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి - తుళ్లూరు

మండల పరిధిలోని వడ్డమాను గ్రామంలో రైతులకు వ్యవసాయ శాఖాధికారులు శుక్రవారం సబ్సిడీపై వరి విత్తనాలు పంపిణీ చేశారు.అనంతరం కౌలు రైతులకు పంట సాగుదారుల హక్కుల కార్డు(సి సి ఆర్ సి)కోసం దరఖాస్తు చేసుకునే విషయం పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. సి సి ఆర్ సి కార్డుల వల్ల పంట నమోదుతో పాటు సబ్సిడీపై విత్తనాలు,ఎరువులు, పంట నష్టం వాటిల్లినప్పుడు బీమా, ఇన్ పుట్ సబ్సిడీ, పంట ఉత్పత్తుల అమ్మకం లాంటి ప్రయోజనాలు పొందే వీలుంటుందని చెప్పారు.వి ఆర్ వో ను లేదా వ్యవసాయ శాఖాధికారులను సంప్రదించి వారి సూచనలకు అనుగుణంగా ధరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయాధికారి కె శ్రీ రంజని కోరారు. అవగాహనా కార్యక్రమంలో రెవెన్యూ, వ్యవసాయాధి కారులు, రైతులు పాల్గొన్నారు.

ఎపి హంస నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-తెనాలి

ఆంధ్ర ప్రదేశ్ హెల్త్ ఆడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీస్ అసోషియేషన్ (ఏపీ హంస) తెనాలి తాలూకా యూనిట్ సర్వసభ్య సమావేశం జిల్లా అధ్యక్షులు నాగ వర్ధన్ అధ్యక్షతన మండల కేంద్రం తెనాలి పాత ప్రభుత్వ వైద్యశాల ఆవరణలోని మలేరియా సబ్ యూనిట్ కార్యాల యంలో శుక్రవారం నిర్వహించారు. సమావేశంలో తెనాలి తాలూకా యూనిట్ కార్యవర్గం కాల పరిమితి ముగియ టంతో రాష్ట్ర నాయకత్వం ఆదేశాల ప్రకారం, నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ అసోసియేషన్ తెనాలి తాలూక అధ్యక్ష కార్యదర్శులుగా ఎం వెంకటరెడ్డి, ఆర్ ఎల్ నరసింహారావు, కోశాధికారిగా శారద, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎ విశ్వనాథ్, పబ్లిసిటీ సెక్రటరీగా మల్లిక ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నాగ వర్ధన్ మాట్లాడుతూ వైద్య, ఆరోగ్యశాఖ గుర్తింపు పొందిన మొదటి యూనియన్ తమదేనన్నారు. నూతన కార్యవర్గానికి జిల్లా అధ్యక్షులు నాగవర్ధన్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నూతనంగా ఎన్నికైన కార్యవర్గం

రేపు మహమ్మద్ రఫీ స్మారక సంగీత కచేరి

ప్రజాశక్తి - తెనాలి

పట్టణానికి చెందిన సంకీర్తన కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 7న ప్రముఖ సినీ నేపథ్య గాయకులు మహమ్మద్ రఫీ వర్ధంతి సందర్భంగా స్థానిక రామకష్ణ కవి కళాక్షేత్రంలో సాయంత్రం 6.30 గంటల నుంచి 9 గంటల వరకు 'సుహాని షామ్' రఫీ సాబ్ కు యాదవ్ మే పేరిట మ్యూజికల్ నైట్ నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పురుషోత్తమరావు చెప్పారు. సంగీత విభావరిలో తనతో పాటు తెనాలికి చెందిన షేక్ సైదా, ఎం.మల్లిక, పొన్నూరు కి చెందిన పి ఎల్ అలీ ఖాన్, హైదరాబాదు నుంచి షేక్ కాజా షాన్వాజ్, శారద రాజా, కె రాజేశ్వరరావు మహమ్మద్ రఫీ గేయాలను ఆలపిస్తారన్నారు. సంగీత ప్రియులు పాల్గొనాల్సిందిగా కోరారు.

భూ అధీకృత చట్టాన్ని పునరుద్ధరించాలని సంతకాల సేకరణ

ప్రజాశక్తి -మేడికొండూరు

భూ అధికృత చట్టం 2011 పునరుద్ధరించాలని సంతకాల సేకరణ శుక్రవారం మండలంలోని పొట్లపాడు గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం మండల నాయకులు బొట్ల రామకృ ష్ణ మాట్లాడుతూ లో2019 సిసిఆర్సి కౌలు చట్టమును రద్దుచేసి, 2011 భూ అధికృత చట్టం పునరుద్దించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రికి వినతి పత్రం పంపేందుకు సంతకాలు సేకరిస్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

ఎరువులు, పురుగు మందుల తయారీ కేంద్రాల్లో తనిఖీలు

ప్రజాశక్తి - నాదెండ్ల

మండలంలోని సాతులూరు ముద్ర ఆగ్రో కెమికల్స్, ధరణి ఆగ్రో కెమికల్, కనపర్రు వద్ద కిసాన్ ఆగ్రో కెమికల్స్ పురుగు మందుల తయారీ కేంద్రాలను రాష్ట్ర, జిల్లా స్థాయి వ్యవసాయాధికారులు శుక్రవారం రెండు బృందాలుగా ఏర్పడి తనిఖీ చేశారు. సాతులూరు ముద్ర ఆగ్రో కెమికల్ తయారీ కేంద్రాల్లో బిల్ బుక్స్, స్టాక్ రిజిస్టర్, ల్యాబ్ ఎక్విప్మెంట్, ప్యాకింగ్ రా మెటీరియల్‌ను పరిశీలించారు. సాతులూరు ముద్ర ఆగ్రో కెమికల్స్ ఫ్యాక్టరీ నందు రిజిస్టర్ సరిగా లేకపోవడంతో రూ.3.5 లక్షల విలువ కలిగిన మందుల విక్రయాలను నిలిపేశారు. వాటి నుండి నమూనాలను పరీక్షల నిమిత్తం సేకరించారు. అధిఆరులు సిహెచ్ శ్రీనివాసరావు, రామచంద్రయ్య డి.రవికుమార్, మస్తానమ్మ, మండల ఏవో హరిప్రసాద్ పాల్గొన్నారు.

విఆర్‌ఏలకు పే స్కేలు అమలు చేయాలి

సంఘం సత్తెనపల్లి మండల నూతన కమిటీ ఎన్నిక సమావేశంలో జిల్లా అధ్యక్షులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

గ్రామ రెవెన్యూ సహాయకు (విఆర్‌ఎ)లందరికీ పే స్కేలు అమలు చేయాలని విఆర్‌ఎల సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు షేక్ బందగీ సాహెబ్ కోరారు. ఈ మేరకు యూనియన్ మండల సమావేశం స్థానిక సిఐటియు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. సమావేశానికి డివిజన్ అధ్యక్షులు సంజీవరావు అధ్యక్షత వహించగా బందగీ సాహెబ్ మాట్లాడుతూ గత ఏడేళ్లలో వీఆర్‌ఏలకు ఒక్క రూపాయి కూడా వేతనం పెంచలేదన్నారు. తక్షణమే పే స్కేలు అమలు చేయకుంటే ఉద్యమాలకు సిద్ధమవుతామన్నారు. సంఘం గౌరవ అధ్యక్షులు జి.మల్లేశ్వరి మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం గ్రామ సేవకులంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సర,ర్భంగా మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రవి, ప్రధాన కార్యదర్శిగా షేక్ మునాఫ్, కోశాధికారిగా షేక్ చాంద్‌బాష, ఉపాధ్యక్షునిగా బ్రహ్మయ్య, సహాయ కార్యదర్శిగా షేక్ బేబీ ఎన్నికయ్యారు. 10వ తేదీన డిమాండ్స్ డేను జయప్రదం చేయాలని సమావేశం తీర్మానించింది. డివిజన్ ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, సిఐటియు మండల కార్యదర్శి మహేష్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బందగీ సాహెబ్

పండ్ల తోటల సాగుకు ప్రోత్సాహకాలు

ఉపాధి హామీ కింద సన్న, చిన్నకారు రైతులకు అవకాశం

ప్రజాశక్తి - మాచర్ల

ఉపాధిహామీలో భాగంగా పండ్లతోటల పెంపకంపై రైతులను ప్రోత్సహించాలని ఎంపిడిఒ సరోజినిదేవి అన్నారు. ఉపాధిహామీ సిబ్బంది, హార్టికల్చర్ సిబ్బందికి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఎంపిడిఒ మాట్లాడుతూ ఉపాధిహామీ కింద పండ్లతోటలు మునగ, పశువుల గడ్డి, పూల తోటల పెంపకం కోసం రైతులను గుర్తించాలని చెప్పారు. ఏపీఓ నాగశ్రీనివాస్ మాట్లాడుతూ నిమ్మ, బత్తాయి, మామిడి, జామ, దానిమ్మ, కొబ్బరి, జీడి మామిడి, పండ్లతోటలు పెంపకం, మునగ, పశువుల గడ్డి, మల్లి , గులాబి పూల తోటల పెంపకం చేసేవారు సన్న చిన్నకారు రైతులు అయి వుండాలని చెప్పారు. వారు తప్పనిసరిగా ఉపాధి హామీ జాబు కార్డు కలిగి వుండాలని, వారి భూములకు నీటి వసతి కలిగి వుండి, మట్టి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఆసక్తి గల రైతులు ఆయా గ్రామాల్లోని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, హార్టికల్చర్ అసిస్టెంట్ లేదా ఎంపిడిఒ కార్యాలయంలోని ఉపాధి హామీ విభాగంలో సంప్రదించాలని సూచించారు. మరిన్ని వివరాలకు మాచర్ల ఉపాధి హామీ ఎపిఒ ఫోన్ 9121227368ను సంప్రదించాలని కోరారు. సమావేశంలో ఒఎపిఆర్‌డి కోటేశ్వరరావు, జూనియర్ ఇంజినీర్ గోపి, కంప్యూటర్ ఆపరేటర్లు, ఫిల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ సరోజినిదేవి

12న మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం మండల కార్యాలయంలో ఈ నెల 12వ తేదీన నిర్వహిస్తామని ఎంపిడిఒ సరోజినిదేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయి అధికారులతో మండల అభివృద్ధి గురించి సమీక్ష, సీజనల్ వ్యాధులపై, ఇతర అంశాలపై సమీక్ష ఉంటుందని పేర్కొన్నారు. సమావేశానికి ఎంపిటిసిలు, సర్పంచులు, జడ్‌పిటిసి, అధికారులు సకాలంలో హాజరవ్వాలని కోరారు.

డిఆర్‌డిఎ సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న ఎస్ఆర్‌పీ రామచంద్రన్

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి-ఈపూరు

ప్రకృతి వ్యవసాయం ద్వారా భూమికి, పంటలకు కలిగే ప్రయోజనాలను కృషి సఖిల కార్యక్రమంలో భాగంగా ఈపూరు, బొల్లాపల్లి, నూజెండ్ల, వినుకొండ, శావల్యాపురం మండలాల వివో యానిమేటర్స్‌కు స్టేట్ రిసోర్స్ పర్సన్ రామచంద్రన్ వివరించారు. మండల కేంద్రమైన ఈపూరులో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఎన్ఎఫ్ఎ సైదయ్య, డిఎంఎంటిలు ప్రకాష్ తదితరులు బీజామృతం, ద్రవ జీవామృతం, ఘనజీవామృతం తయారీని వివరించారు. బీజామృతంతో విత్తన శుద్ధి చేయడం వలన మొలకశాతం ఎక్కువగా వస్తుందని, భూమి నుండి విత్తనం ద్వారా వచ్చే తెగుళ్ల నివారించవచ్చని చెప్పారు. భూమికి జీవామృతం అందించడం ద్వారా భూమిలో ఉన్న సూక్ష్మజీవులు వృద్ధి చెంది మొక్కలు వ్యాధి నిరోధక శక్తి కలిగి ఉంటాయన్నారు. ఘనజీవామృతం భూమిలో వినియోగించడం ద్వారా కార్బన్ శాతం పెరుగుతుందన్నారు. ఎమ్‌టి తిరుపతిరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పెరటి తోటలు సాగు చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన కూరగాయలు, ఆకుకూరలను పొందవచ్చన్నారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ ఏపీఎంలు, యూనిట్ ఇన్‌ఛార్జి శివలక్ష్మి, వేణుగోపాల్, లక్ష్మానాయక్, డిఎంఎంటి భాస్కర్‌రావు, సీసీలు సుబ్బారావు, యానిమేటర్లు పాల్గొన్నారు.

పల్నాడు బస్‌స్టాండ్‌ను పున:ప్రారంభిస్తాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణం పల్నాడు రోడ్డులో ఉన్న పాత పల్నాడు బస్టాండ్‌ను పున:ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెస్తే పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారమవుతుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్ పక్కనున్న పల్నాడు బస్‌స్టాండ్‌ను ఆయన శు క్రవారం పరిశీలించారు. దశాబ్దాలుగా కనీస సదుపాయాల్లేక ప్రయాణికులు అవస్థలు పడుతున్నార న్నారు. గత పాలకుల నిర్లక్ష్యానికి గురైన పల్నాడు బస్టాండ్‌ను అభివృద్ధి చేసి త్వరితగతిన బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని ఆర్టీసీ అధికారులను ఎమ్మెల్యే అరవిందబాబు ఆదేశించారు.

ఆర్టీసీ సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు

రోడ్ల మరమ్మతులు చేయాలి

నరసరావుపేట పట్టణంలోని అన్ని రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. పట్టణంలోని మల్లమ్మ సెంటర్ ఫ్లై ఓవర్ కింద నుండి బాబాపేట ఫ్లై ఓవర్ వరకు ఉన్న రోడ్డును పరిశీలించారు. థియేటర్ రోడ్డులో అడుగుకో గుంతతో అధ్వానంగా ఉండడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం రోడ్ల నిర్మాణాలను, మరమ్మతులను విస్మరించిందని, మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి రోడ్లపై ఇసుక, మద్యం తరలించి జేబులు నింపుకోవడమేగాని అభివృద్ధిపై శ్రద్ధ లేదని విమర్శించారు. అడుగడుగునా గుంతలు స్పష్టంగా కనిపిస్తున్నా పనులు ఎందుకు చేయించలేదని ప్రశ్నించారు. తక్షణమే రోడ్ల పనులకు అంచనాలు తయారు చేసి పనులు మొదలు పెట్టాలని అధికారుల్ని ఆదేశించారు. కార్యక్రమాల్లో టిడిపి నాయకులు కపలవాయి విజయ్ కుమార్, శాఖమూరి రామూర్తి, కొట్ట కిరణ్, మాబు, చిన్నపరెడ్డి, మున్సిపల్, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆంజనేయులు నాయక్

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి : సిఐటియు

ప్రజాశక్తి - మాచర్ల

ఆశ వర్కర్స్ యూనియన్ నియోజకవర్గం జనరల్ బాడీ సమావేశం యూనియన్ నాయకులు చంద్రకళ అధ్యక్షతన స్థానిక సిఐటియు కార్యాలయంలో శుక్రవారం జరిగింది. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శివకుమారి మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతనం చెల్లించాలని, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సంఘటితంగా పోరాటం చేయడం ద్వారానే సమస్యలు పరిష్కరించుకోగలమని చెప్పారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న డిఇఒ

పాఠశాలలో డిఇఒ తనిఖీ

ప్రజాశక్తి - నాదెండ్ల

మండలంలోని గణపవరంలోని కెల్లంపల్లి భద్రాచలం ఉన్నత పాఠశాలను పల్నాడు జిల్లా డీఈవో వెంకటేశ్వర్లు శు క్రవారం తనిఖీ చేశారు మధ్యాహ్న భోజనం పరిశీలించడంతోపాటు భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. తరగతి గదిలో పాఠ్యాంశాలను బోధించే ప్రక్రియను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేసినానంతరం హెచ్‌ఎం కృష్ణ నాయక్, ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు.

ఐటిఐలో ప్రవేశానికి దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి - విజయపురిసౌత్ : ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐ కళాశాలల్లో 2024-25 సంవత్సరానికి రెండవ విడత అడ్మిషన్ల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పల్నాడు జిల్లా కన్వీనర్, ఆర్.ఐ. టి.ఐ కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్.ఎస్.వి ప్రసాద్‌బాబు తెలిపారు. దరఖాస్తులకు ఐటిఐ.ఏపీ.జివోవి .ఇన్ వెబ్సైట్ అందుబాటులో ఉందని, ఈనెల 24వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు 25వ తేదీలోపు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలకు రావాలని, అభ్యర్థులకు 27, 28వ తేదీల్లో కౌన్సెలింగ్ ఉంటుందని వివరించారు.

ఇంఇఒ నాగయ్యకు సత్కారం

ప్రజాశక్తి - రెంటచింతల : ఉద్యోగ విరమణ వృత్తికే గాని శరీరానికి కాదని, విరమణ అనంతరం ఆరోగ్యంగా ఆనందమైన జీవితం గడపాలని ఎంఇఒ-2 శివనాగేశ్వరరావు ఆకాంక్షించారు. 39 ఏళ్లపాటు ఉపాధ్యాయ వృత్తిలో ఉండి ఉద్యోగ విరమణ చేస్తున్న ఎంఇఒ వేముల నాగయ్య సత్కార సభ శుక్రవారం నిర్వహించగా పలువురు ఉపాధ్యాయులు ఆయన్ను సన్మానించారు. డాక్టర్ చిన్నమ్మ, నాసరయ్య, బిచ్చిరెడ్డి, లింగారెడ్డి పాల్గొన్నారు.

నల్లమడ వాగు ఆధునీకరణ పనులు వెంటనే చేపట్టాలి

బాపట్ల ఎమ్మెల్యే నరేంద్రవర్మకు నల్లమడ రైతు సంఘం నాయకుల వినతి

ప్రజాశక్తి, పెదనందిపాడు

నల్లమడ వాగు ఆధునీకరణ పనులు వెంటనే చేపట్టాలని నల్లమడ రైతు సంఘం అధ్యక్షులు డాక్టర్ కొల్లా రాజమోహన్ రావు డిమాండ్ చేశారు. శుక్రవారం నల్లమడ రైతు సంఘం బృందంతో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజమోహన్ రావు మాట్లాడుతూ నల్లమడ కనుమలలో ఏర్పడిన నీటి ప్రవాహం ఓగేరు, నల్లమడ, నాగరాజు కాలువ ద్వారా ప్రవహించి బంగాళాఖాతంలో కలుస్తుందని, 1970కు ముందు నల్లమడ పరివాహంలోని చాలా గ్రామాలకు తాగునీరు వనరుగా ఈ వాగు ఉపయోగపడిందని తెలిపారు. నాగార్జునసాగర్ కుడి కాల్వ ఆయు కట్టుకి ప్రత్యేక మురుగు కాలువను ఏర్పాటు చేయకుండా, నల్లమడ వాగుకు మళ్ళించడం వలన వరద ముంపు పెరిగి పంటలు దెబ్బతిని రైతులు నష్టపోతున్నారని తెలిపారు. మాజీ లోక్ సభ సభ్యులు కొల్లా వెంకయ్య కృషితో అప్పటి ప్రభుత్వం వాగును వెడల్పు చేసి ఇరువైపులా కట్టలను పట్టిష్టపరిచిందని తద్వారా చాలా కాలంగా వరద ముప్పు తగ్గిందని తెలిపారు. అనంతరం జంగిల్ క్లియరెన్స్ చేపట్టకపోవడంతో వాగులో చాలా చోట్ల గుర్రపు డెక్క, కట్టల అంచున ముళ్లపొదలు పెరిగి నీటి ప్రవాహాన్ని అడ్డుకుంటున్నాయని దీని వలన ప్రవాహం ముందుకు సాగక కట్టలు దెబ్బతిని పొలాల మీదకి వరద పడుతుందని తెలిపారు. ఖరీఫ్ సాగు ప్రారంభం కానున్న నేపథ్యంలో వెంటనే జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టి బాగు చేయాలని కోరారు. నరసాయపాలెం వద్ద ఉన్న వాగు తూములలో 75శాతం పైగా ఇసుక, మట్టి మేట వేసి ప్రవాహానికి అడ్డుగా ఉందని, వాగు కట్టలను కొందరు తవ్వుకుపోతున్నారని అధికారులు వీటి పైన దృష్టి పెట్టి అరికట్టాలని కోరారు. ప్రభుత్వం

నల్లమడ వాగు అభివృద్ధికి నిధులు విడుదల చేసి వెంటనే పనులు ప్రారంభించవలసిందిగా కోరారు. అనంతరం డ్రైనేజీ ఇంజనీర్ బి మురళీకృష్ణ ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో నల్లమడ రైతు సంఘం నాయకులు కారుమంచి విజయకుమార్, గోవాడ సత్యనారాయణ, కొల్లా రామన్, కోట హరిబాబు, నాయుడు సుబ్బారావు, గోరంట్ల బాబు, మువ్వా సుబ్బారావు, అబ్బిశెట్టి నరసింహం తదితరులు పాల్గొన్నారు.

సొంత నిధులతో దోస్త్ సంస్థ రోడ్డు మరమ్మతులు

ప్రజాశక్తి - దుగ్గిరాల

గుంతల మయమైన రోడ్లు ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ప్రజల అవస్థలు చూడలేక గ్రామానికి చెందిన స్వచ్ఛంద సేవా సంస్థ దోస్త్ వారు శుక్రవారం తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. మూడు రోజుల క్రితం మంత్రి నారా లోకేష్‌ను కలిసి పరిస్థితి వివరించగా 20 రోజుల్లో సిమెంట్ రోడ్డు ప్రారంభిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అయితే ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు గుంతల్లో నీరు నిలిచి ద్విచక్ర వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. దీనితో వారు వెంటనే మరమ్మతులు చేపట్టినట్లు దోస్త్ అధ్యక్షులు మిక్కిలినేని గాంధీ తెలిపారు. కార్యక్రమంలో గద్దె శ్రీనివాస్ గూడూరు వెంకటరావు కొండపనేని రవీంద్ర షేక్ బాషా పసుపులేటి గణేష్ కొంగర జోగేంద్ర ప్రసాద్ ఎర్ర మాసు మత్యుంజయ రావు నక్క చిరంజీవి బాలు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

అత్యవసర విద్యుత్తు లైన్లు మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లిలోని వెంకటేశ్వర స్వామి గుడి, అరవింద స్కూల్ రోడ్డు, డి మార్ట్, మైత్రి గ్రాండ్ ప్రాంతాలలో ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అక్కల సత్యనారాయణ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామంలోని ఆయా ప్రాంతాల ప్రజలు విద్యుత్ అసౌకర్యాన్ని గమనించాలని, విద్యుత్ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ వితరణ

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వ రస్వామి వారి దేవస్థానంలో శ్రీ కాశి అన్న పూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అమావాస్యని పురస్క రించుకుని శుక్రవారం అన్నదానం నిర్వహించారు. అనంతరం ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు మాటా డుతూ ప్రతినెల శివాలయంలోని భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పోతినేని శ్రీనివాసరావు, ఆకుల ఉమామహేశ్వరరావు, ఆకుల జయసత్య ,ట్రస్ట్ ప్రతినిధులు కర్నాటి శివసత్య నారాయణ, ఎన్ ప్రసాదు, గోపాలకృష్ణ నాగరాజు, ఏడుకొండలు, దుంపల సోములు,దామర్ల నాగరాజు, దామర్ల వీరాస్వామి, దామర్ల వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా రుణాల మంజూరులో

అవకతవకలను సహించను : ఎమ్మెల్యే నసీర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలు ఆర్థిక పరిపుష్టి చెందాలని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. శుక్రవారం మెప్మా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి డ్వాక్రా రుణాల మంజూరులో సిబ్బంది ఎవరైనా అవకతవకలకు పాల్పడితే క్షమించనని,పేద ప్రజల పట్ల అధికారులు రిసోర్స్ పర్సన్స్ మానవతా హృదయం కలిగి ఉండాలని నసీర్ అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గం లో 4360 డ్వాక్రా పొదుపు సంఘాలు ఉన్నాయని, 43600 మంది డ్వాక్రా మహిళ సభ్యుల అవసరాలు తెలుసుకుని సక్రమంగా పనిచేయాలని ఎమ్మెల్యే నసీర్ ఆదేశించారు. డ్వాక్రా సభ్యులకు ప్రభుత్వం నుంచి అందే సున్నా జిరో వడ్డీ, ,పట్టణ సమద్ధి యూనిట్లు,పిఎం స్వానిధి మొదలైన పథకాలను సక్రమంగా అందేలా చేయాలని మెప్మా ప్రాజెక్ట్ జిల్లా డైరెక్టర్ వారికి సూచించారు. అనధికారికంగా ఎవరైనా డ్వాక్రా గ్రూపుల సభ్యుల లావాదేవీలలో తలదూరిస్తే తగు మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు. ఇకపై తూర్పు నియోజకవర్గంలో డ్వాక్రా మహిళ సంఘాల రుణాల విషయంలో ఎటువంటి ఫిర్యాదులు రాకూడదని హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు మరియు బిజెపి నాయకత్వంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం మహిళలకు అన్ని విధాల అండగా ఉంటుందని అన్నారు. సమావేశంలో గుంటూరు జిల్లా మెప్మా పీడీ కే.వెంకటేశ్వర్లు,అధికారులు శ్రీనివాస నాయక్, సి ఓ లు పాల్గొన్నారు.

పిన్నెల్లిని పరామర్శించడం సిగ్గుచేటు

దళిత, ప్రజా సంఘాల ధ్వజం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఎన్నికల ప్రక్రియలో కీలకమైన ఈవిఎంను ధ్వంసం చేసిన మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకష్ణారెడ్డిని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరామర్శించడం సిగ్గు చేటని దళిత, ప్రజా సంఘాలు పేర్కొన్నాయి. శుక్రవారం నగరంలోని స్థానిక అరండల్ పేటలో దళిత ప్రజా సంఘాలు విలేకరుల సమావేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ - జాషువా - పూలే - పెరియార్ లిటరేచర్ ఫౌండేషన్ అధ్యక్షుడు బి.విల్సన్, వి.సి.కె. పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు కె.జయసుధ మాట్లాడుతూ జగన్ సిఎంగా ఉండగా వైసిపి నాయకుల దాడిలో మృతి చెందిన, తీవ్రంగా గాయపడిన వారిని ఒక్కరోజు కూడా పరామర్శిం చలేదన్నారు. ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయిన జగన్మోహన్ రెడ్డి ప్రజా సమస్యలపై పోరాటం చేసేందుకు క్షేత్ర స్థాయిలో ప్రజల వద్దకు వెళ్లకుండా ఎన్నికల రోజున అక్రమాలు, దాడులకు పాల్పడిన సొంత పార్టీకిచెందిన నాయకలను పరామర్శకు ప్రాధాన్యత ఇవ్వడం దారుణం అన్నారు. ఇదేకోవలో ఈవిఎం ధ్వంసం చేసిన మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పరామర్శించడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. జగన్ పాలనలోనే వైసిపి ఎమ్మెల్సీ అనంతబాబు తన డ్రైవర్ ని హత్య చేసి ఇంటికి డోర్ డెలివరీ చేస్తే దళితుడైన మతుడి కుటుంబాన్ని పరామర్శించేందుకు జగన్ వెళ్లలేదని తెలిపారు. సోషల్ యాక్టీవిస్ట్ కనకవల్లి వినయ్ బాబు మాట్లాడుతూ చీరాల పట్టణంలో మాస్క్ పెట్టుకోలేదని నువ్వు కూడా అయినా కిరణ్ ను నడిరోడ్డు పై నిర్దాక్షిణ్యంగా పోలీసులు కొట్టి చంపితే ఆ కుటుంబాన్ని పరామర్శించేందుకు జగన్ వెళ్లలేదన్నారు. అంతేకాకుండా 2024 ఎన్నికలకు ముందు అదే కేసులో శిక్ష పడిన తర్వాత కూడా 2024 శాసనసభ ఎన్నికల్లో వైకాపా టికెట్ ఇచ్చి పోటీ చేయించడం జగన్ దళిత వ్యతిరేక తత్వానికి నిదర్శనమన్నారు. భారత్ బచావో జిల్లా కార్యదర్శి వేము సమతలు పాల్గొన్నారు.

నేడు తాగునీటి సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలో పైప్ లైన్లు మరమ్మతులు కారణంగా 6వతేది శనివారం తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందని కమిషనర్ బి శేషన్న శుక్రవారం తెలిపారు. లింగారావు సెంటర్ లో 500ఎంఎం డయా పైప్లైన్ లీకేజిని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఫలితంగా గడ్డిపాటి వారి వీధి, సిద్ధార్థ నగర్, ఎన్వీఆర్ కాలనీ, నందుల పేట, గాంధీనగర్, బీసీ కాలనీ, లక్ష్మీ నగర్, దానబోయిన వారి వీధి, పురుషోత్తం వారి వీధి, బుర్రిపాలెం రోడ్డు, నాజర్ పేట ప్రాంతాలలో తాగునీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు. ప్రజలు గమనించి సహకరించాల్సిందిగా కోరారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న చైర్పర్సన్, కమిషనర్ తదితరులు

డయేరియాపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో డయేరియా అవగాహన ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. పురపాలక సంఘ కార్యాలయం నుంచి ఏర్పాటు చేసిన ర్యాలీని మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక, కమిషనర్ బి శేషన్న ప్రారంభించారు. ర్యాలీ పట్టణంలోని పలు వీధుల్లో సాగింది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ పరిశుభ్రమైన తాగునీటిని ప్రజలు సేవించాలని, వర్షాకాలం నేపథ్యంలో కాచి వడపోసిన నీటిని సేవించడం శ్రేయస్కరమన్నారు. డయేరియాపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించినట్లు చెప్పారు. కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలో డయేరియా ప్రబల కుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎం హెచ్ ఓ డాక్టర్ కెహెచ్ నిర్మల, అసిస్టెంట్ కమిషనర్ అనూష, ఎసిపి2 ఎల్ సుబ్బారావు, అసిస్టెంట్ మలేరియా అధికారి సిహెచ్ ప్రభాకర్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ ఎ రామచంద్రరావు, ఎ. బాల చంద్రమౌళి, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

సమస్యలు పరిష్కరించాలని పిడిఎస్‌యు వినతి

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్ర వ్యాపితంగా పాఠశాలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భూషణం, కె. భాస్కర్ డిమాండ్ చేశారు. మంగళగిరిలో ఉన్న విద్యా భవన్ లో పాఠశాల విద్యా డైరెక్టర్ పి. పార్వతికి శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీ డీ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భూషణం కె.భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు 40 వేలు ఉన్నాయని, వీటిలో సుమారు 35 లక్షల 69 వేల మంది విద్యార్థులు చదువుతున్నారన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యా కానుక కిట్లు, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు ఇంకా పూర్తిస్థాయిలో అందించలేదని తక్షణమే అందించాలని, 8,9,10 తరగతుల విద్యార్థులకు ఉచిత సైకిల్ పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 3,4,5 తరగతుల విలీన పక్రియ ఆపాలని దానికి సంబంధించి జీవో నెంబర్ 84,85,117 లను రద్దు చేయాలని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో పీ డీ ఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహర్షి, సహయ కార్యదర్శి కె. నాని మొదలైన వారు పాల్గొన్నారు.

గృహహింస కేసులో హైకోర్టు న్యాయవాదికి మూడేళ్ల జైలు

ప్రజాశక్తి - మంగళగిరి

గృహహింస కేసులో హైకోర్టు న్యాయవాది నిమ్మల ప్రేమ్ రాజుకు 3 ఏళ్ల జైలు శిక్ష, 10 వేల రూపాయలు జరిమాన విధిస్తూ మంగళగిరి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) సిహెచ్ వి రామకృష్ణ శుక్రవారం తీర్పు వెలువరించారు. దేవాంగ ప్రశాంతి వెలగపూడి సచివాలయం ఫైనాన్స్ డిపార్ట్మెంట్లో అసిస్టెంట్ సెక్రటరీగా పనిచేస్తున్నారు. భర్త నిమ్మల ప్రేమ్ రాజ్ హైకోర్టు న్యాయవాదిగా పనిచేస్తున్నారు. ఇరువురిది అనంతపురం జిల్లా కాగా వృత్తి రీత్యా వెలగపూడి లో నివాసం ఉంటున్నారు. 2020 లో గుంటూరు మహిళ పోలీస్ స్టేషన్‌లో దేవంగా ప్రశాంతి భర్త ప్రేమ్ రాజ్ వేధింపులపై ఫిర్యాదు చేయగా ఎస్ ఐ కే సుబ్బారావు కేసు నమోదు చేశారు. కోర్టు లో విచారణకు రాగా ఏపీపీ ఎన్ నాగమణి ప్రాసిక్యూషన్ నిర్వహించారు.

మాట్లాడుతున్న డాక్టర్ మహతి

మహిళా పాలిటెక్నిక్‌లో కేన్సర్ అవగాహన సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక గుజ్జనగుండ్ల ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కాలేజిలో శుక్రవారం ఓమేగా హాస్పిటల్స్ కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ మహతి.టి క్యాన్సర్ గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. క్యానర్స్‌లో రకాలు, రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, క్యాన్సర్ వస్తే పాటించాల్సిన చికిత్స విధానాల గురించి విద్యార్థినులకు డాక్టర్ మహతి వివరించారు. ముఖ్యంగా ఆధునిక జీవన విధా నంలో తగిన ఆహార నియమాలు పాటించాలన్నారు. ఫాస్ట్‌ఫుడ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.ప్రభాకరరావు, పాలిటెక్నిక్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఆర్‌విఆర్ విద్యార్థులకు టెక్ మహీంద్రాలో ఉద్యోగాలు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రముఖ అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ కంపెనీ టెక్ మహీంద్రా నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో తమ కళాశాలలో వివిధ విభాగాలకు చెందిన 38 మంది విద్యార్థులకు రూ.3.25 లక్షల ప్యాకేజితో ఉద్యోగాలు లభించాయని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం ఉద్యోగాలు పొందిన విద్యార్థులను సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, కళాశాల సిబ్బంది అభినందించారు. 2023-24 విద్యా సంవత్సరానికి కళాశాలలోని అన్ని విభాగాల విద్యార్థులకు ఇప్పటి వరకూ మొత్తం 644 మంది వివిధ అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ అండ్ కోర్ కంపెనీల ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగాలు లభించాయన్నారు. ప్రస్తుత ఆర్థిక మాంద్యంలో ఉద్యోగావకాశాలు తక్కువగా ఉన్న నేపథ్యంలోనూ తమ కళాశాల విద్యార్థులు ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగాలు పొందటం అభినందనీయం అని కళాశాల ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ఉద్యోగాలు పొందిన విద్యార్థులను అభినందించిన వారిలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ సిహెచ్.శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

అజ్ఞాతంలో వైసిపి నేతలు

మంగళగిరి టిడిపి కార్యాలయంపై దాడి ఘటన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంపై దాడికి పాల్పడిన ఘటనలో పలువురు వైసిపి నాయకులు ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నిస్తున్నారు. కోర్టు నుంచి ఇంకా సానుకూల నిర్ణయం రాకపోవడంతో చాలా మంది నాయకులు అజ్ఞాతంలోకి వెళ్లారు. గుంటూరుకు చెందిన వైసిపి ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, విజయవాడకు చెందిన పార్టీ తూర్పు సమన్వయకర్త దేవినేని అవినాష్, గుంటూరుకు చెందిన పలువురు కార్పొరేటర్లు, వారి బంధువులు నిందితులుగా పేర్కొంటూ పోలీసులు ఇప్పటికే కేసులు నమోదు చేశారు.ఇప్పటి వరకు ఐదుగురు వైసిపి నాయకులు అరెస్టు అయ్యారు. మిగతా నాయకుల కోసం పోలీసులు అన్వేషిస్తుండగా వీరంతా ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయారని తెలిసింది. ఫోన్లలో తమ సొంత సిమ్ కార్డులను తొలగించి కొత్త సిమ్‌కార్డులు వినియోగించుకుంటూ కేవలం కుటుంబ సభ్యులకు, ముఖ్యనేతలకు మాత్రమే ఫోన్లలో అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేసుకుని రాష్ట్రం వదిలి వెళ్లిపోయారు. ఎమ్మెల్సీ అప్పిరెడ్డి ముఖ్య అనుచరుడుగా ఉన్న వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి చైతన్య టిడిపి ఆఫీసుపై దాడిలో కీలక భూమిక పోషించారని సిసిటివిల ఫుటేజిలో వెల్లడయింది. కార్పొరేటర్లు రోషన్,కాండ్రు గురవయ్య, మహిళా కార్పొరేటర్లు భర్తలు బోడపాటి కిషోర్, గేదెల రమేష్ తదితరులు కూడా అజ్ఞాతంలోకి వెళ్లారు.వీరిలో కొంత మంది బెంగుళూరు, మరికొంత మంది ఉత్తర ప్రదేశ్‌లోని కాశీ వెళ్లినట్లు ప్రచారం జరుగుతోంది. మొత్తం 56 మందిని నిందితులుగా గుర్తించగా ఇప్పటి వరకు ఐదుగురు వైసిపినాయకులను అరెస్టు చేయగా మిగతా 51 మంది పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు. వీరి కోసం గాలిస్తున్నామన్నారు.

గుంటూరు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

నగర అభివృద్ధిపై అధికారులతో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర రాజధాని ప్రాంతంలో భాగమైన గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించటంతో పాటు, మౌలిక సౌకర్యాలు, అభివృద్ధి పనుల నిర్వహణకు అధికారులు ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి తెలిపారు. శుక్రవారం జిఎంసి ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి నగర కమిషనర్ కీర్తి చేకూరితో కలిసి నగరపాలక సంస్థ కార్యాకాలపాలు, అభివద్ధి పనులపై విభాగాధిపతులో సమావేశం నిర్వహించారు. గుంటూరు నగరపాలక సంస్థలో ఆదాయ, ఖర్చులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, జనరల్ నిధులతో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులు, మంచినీటి సరఫరా, డ్రైయిన్లు, యూజీడీ, పార్కులు, ఓపెన్‌స్పేస్ తదితర అంశాలపై నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తీ చేకూరి, విభాగాధిపతులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీకి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సూచనలు ఇస్తూ గుంటూరు నగరం రాష్ట్ర రాజధాని ప్రాంతంలో ఉన్నందున ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివద్ధి పనులు, మౌలిక సౌకర్యాలను స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయం ద్వారా పటిష్ట ప్రణాళికతో కల్పించేందుకు అధికారులు బాధ్యతగా కషి చేయాలన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రధాన రోడ్ల విస్తరణ, అభివద్ధి పనులను పూర్తి చేయటంతో పాటు, ఆర్ఒబిలు, ఆర్‌యూబీల నిర్మాణాల కోసం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఇన్నర్ రింగ్ రోడ్డు మూడవ ఫేజ్ రహదారి విస్తరణ పనులు, శంకర్ విలాస్ రైల్వే ఓవర్ బ్రిడ్జ్ పనులను ప్రారంభించాలన్నారు. తాగునీటి సరఫరా ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేసి, విలీన గ్రామాలకు పూర్తి స్థాయిలో త్రాగునీరు సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ రద్దీ నివారణకు ప్రధాన రహదారులలో స్ట్రీట్‌వెండర్ల జోన్లు కేటాయింపునకు, వాణిజ్య ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్‌కు నగరపాలక సంస్థకు చెందిన స్థలాల్లో మళ్లీ లెవల్ పార్కింగ్ భవనాల నిర్మాణానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. ప్రకటన బోర్డులను నిబంధనలకు అనుగుణంగా క్రమబద్దీ కరించాలన్నారు. నగరపాలక సంస్థకు చెందిన ఖాళీస్థలాల్లో పార్కులతోపాటు, వాలీబాల్, బాస్కెట్‌బాల్, క్రికెట్ వంటి క్రీడలకు శిక్షణ ఇచ్చేలా క్రీడసదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు. పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించటంతోపాటు సీజనల్ వ్యాధులు వ్యాప్తిచెందకుండా యాంటీ లార్వా కార్యక్రమాలు సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. రెవెన్యూ విభాగం అస్థిపన్ను జోన్లను క్రమబద్దీకరణకు రిజిస్ట్రేషన్ శాఖను అనుసంధానం చేయటానికి ప్రత్యేకంగా నగరపాలక సంస్థలో ఎస్టేట్ ఆఫీసర్‌ను నియమించుకోనేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుద్ధ్యంతోపాటు, ప్రధాన రహదారుల పర్యవేక్షణకు పోలీస్‌శాఖను సమన్వయం చేసుకొని నగరపాలక సంస్థలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలన్నారు. మానస సరోవరంతో పాటు, పీవీకే నాయుడు మార్కెట్, బీఆర్ స్టేడియం అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. యూజీడీ పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయటానికి ఉన్న అవకాశాలపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. మౌలిక సౌకర్యాలు, అభివృద్ధి పనులు వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోని అంశాలను పరిష్కరించేందుకు అవసరమైన సహాయం అందిస్తామన్నారు.సమావేశంలో అదనపు కమిషనర్ కె.రాజ్యలక్ష్మీ, సిటీప్లానర్ ప్రదీప్‌కుమార్, ఎస్.ఈ శ్యాంప్రసాద్, సీఎంఓహెచ్ డాక్టర్ ఆషా, డిప్యూటీ కమిషనర్లు శ్రీనివాసరావు, వెంకటకృష్ణయ్య, వెంకటలక్ష్మీ, ఏడీహెచ్ రామారావు, ఏంహెచ్ఓ మధుసూదన్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ నాగేంద్రకుమార్, ఈఈలు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ హైస్కూల్లో మధ్యాహ్న భోజనం తనిఖీ

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక రైలుపేటలోని గొలుసు కొండలరావు నాంచారమ్మ మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి.విజయలక్ష్మి శుక్రవారం తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనంలో గుడ్ల పరి మాణం, చిక్కీలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, పథకం నిర్వాహకులతో సమావేశం నిర్వహించి, మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులు అందరూ తినే విధంగా కృషి చేయాలన్నారు. నాణ్యత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, మెనూ ప్రకారం ఆహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు తూర్పు మండల విద్యాశాఖ అధికారి-2 నాగేంద్రమ్మ, హెచ్‌ఎం ప్రమీలారాణి తదితరులు పాల్గొన్నారు.

అపార్టుమెంట్ వాసులకు పన్ను విధింపు

ప్రజాశక్తి-తాడేపల్లి

గత మూడేళ్లుగా అపరిష్కృతంగా ఉన్న బైపాస్‌రోడ్డు అపార్టుమెంట్ వాసులకు సుమారు 450 ప్లాట్లకు ఎంటిఎంసి అధికారులు పన్ను విధించేందుకు శ్రీకారం చుట్టారు. అనేక సార్లు తాము కొనుగోలు చేసిన ప్లాట్లకు పన్ను విధించాలని మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరిగినా స్పందించలేదని ప్లాట్ యజమానులు వాపోయారు. గతంలో ఒకసారి కొంత మేర లంచం అడిగినా కూడా ఇచ్చినట్లు చెప్పారు. అయినా అధికారులు పన్ను విధించలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితం నారా లోకేష్ ప్రజాదర్బార్‌లో లీలా కృష్ణమూర్తి అనే ప్లాటు యజమాని అందరి తరపున అర్జీ ఇచ్చారు. తమ ప్లాట్లకు ఇంటి పన్ను వేయించాలని కోరారు. వెంటనే స్పందించిన లోకేష్ అధికారులతో మాట్లాడారు. రెండు రోజుల నుంచి ఇంటి పన్ను విధించే చర్యలు అధికారులు చేపట్టారు.

ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024

ఎంట్రీలకు ఆహ్వానం

ప్రియమైన మిత్రులారా!

ప్రజాశక్తి దిన పత్రిక వ్యవస్థాపక సంపాదకులు మోటూరు హనుమంతరావు స్మృత్యర్థం పాత్రికేయ రంగంలో ఉత్తమ కృషి చేసిన జర్నలిస్టులను సత్కరించేందుకు ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డును నెలకొల్పి రెండు దశాబ్దాలు దాటింది. కోవిడ్ కాలం మినహా ప్రతి యేటా క్రమం తప్పకుండా ఈ పురస్కారాన్ని ప్రజాశక్తి సాహితీ సంస్థ అందజేస్తూ వస్తున్నది. 2024 సంవత్సరానికి ఉత్తమ జర్నలిస్టు అవార్డు కోసం ఎంట్రీలను ఆహ్వానిస్తున్నది. సీనియర్ పాత్రికేయులు తెలకపల్లి రవి అధ్యక్షతన నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగం అధిపతి ప్రొఫెసర్ జి అనిత, సీనియర్ జర్నలిస్టు నల్లి ధర్మారావుతో కూడిన త్రిసభ్య కమిటీ ఈ ఏడాది అవార్డు కోసం ఏదేని అంశంపై మానవాసక్తికర వార్తా కథనాలను ఎంట్రీలుగా ఆహ్వానించాలని నిర్ణయించింది. 2023 మే 1నుంచి 2024 జూన్ 18వ తేదీ వరకు తెలుగు దిన పత్రికల్లో ప్రచురితమైన మానవాసక్తికర కథనాలను మాత్రమే పంపాలి. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన జర్నలిస్టులు ఎంట్రీలు పంపవచ్చు. ఎంట్రీతోపాటు ఇది నా సొంత రచన, ఎవరినీ అనుకరించినది కాదు అని స్వీయ ధ్రువీకరణ పత్రం జతచేసి పంపాలి. ఒక వ్యక్తి రెండు కథనాలకు మించి పంపకూడదు. తమ దృష్టికి వచ్చిన ఇతరుల కథనాలను ఎవరైనా సూచించవచ్చు కూడా. ప్రజాశక్తి సంస్థ జర్నలిస్టులు ఈ విభాగంలో పంపనవసరం లేదు. ఎంట్రీలు 2024 జులై 18 నాటికల్లా మాకు అందేట్లు చూడాలి. కవర్‌పై 'ఎం హెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024 కోసం' అని స్పష్టంగా పేర్కొనాలి. ఇ-మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు. అవార్డు విజేతకు 2024 ఆగస్టులో జరిగే ఎంహెచ్ స్మారకోపన్యాస సభలో జ్ఞాపిక, రూ.10 వేలు నగదు ఇచ్చి సముచిత రీతిలో సత్కరించడం జరుగుతుంది.

ఎంట్రీలు పంపాల్సిన చిరునామా

ప్రజాశక్తి సాహితీ సంస్థ,
ప్రజాశక్తి భవనం, అమరారెడ్డి కాలనీ,
తాడేపల్లి, గుంటూరు జిల్లా,
పిన్‌కోడ్-522501, ఇ మెయిల్
అడ్రస్: psmhaward@gmail.com

కార్యదర్శి

(ఎంవిఎస్ శర్మ)
ప్రజాశక్తి సాహితీ సంస్థ